www.vishalabharati.com
epaper.vishalabharati.com
సోమవారం, హైదరాబాద్
11 సెప్టెంబర్ 2023
సంపుటి : 1, సంచిక: 334
తెలుగు దినపత్రిక



## 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు

- ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు
- చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలు
- ప్రభుత్వం తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఆర్గ్యూమెంట్స్
- చివరకు రిమాండ్ విధించిన న్యాయస్థానం

# చంద్రబాబు జైలుకు

### రాజమండ్రి జైలుకు తరలింపు

విశాలభారతి, ఏపీ బ్యూరో: ఉత్కంఠకు తెరపడింది. టీడీపీ అధినేత చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 22 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. స్కిల్ డెవలప్ మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబు నాయుడును నంద్యాలలో ఏపీ సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ అరెస్ట్ కోర్టులో చెల్లదని.. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని.. సహజ న్యాయసూత్రాలు పాటించలేదని టీడీపీ నేతలు రకరకాల లాజిక్ లు చెప్పారు. ఆదివారం తెల్లవారుజామున పోలీసులు చంద్రబాబును ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచారు. ప్రభుత్వం తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి.. చంద్రబాబు తరపున ప్రముఖ లాయర్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈనెల 22 వరకు చంద్రబాబుకు రిమాండ్ విధించింది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఉదయం 8 గంటలకు తర్వాత ప్రారంభమైన వాదనలు.. మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగాయి. ఈ కేసులో కోర్టుకు సీఐడీ సమర్పించిన రిమాండ్ రిపోర్టుపై ఇరుపక్షాలు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.

చంద్రబాబును పోలీసులు రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. ఈ కేసులో 409 సెక్షన్ పెట్టడం సబబు కాదని.. ఆ సెక్షన్ పెట్టాలంటే ముందు సరైన సాక్ష్యం చూపాలని సిద్ధార్థ లూథ్రా తన వాదనలు వినిపించారు. రిమాండ్ రిపోర్టు తిరస్కరించాలంటూ నోటీసు ఇచ్చారు. దీంతో తిరస్కరణ వాదనలకు న్యాయమూర్తి అవకాశం కల్పించారు. కేసులో చంద్రబాబు పాత్రపై ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా? అని సీఐడీని న్యాయమూర్తి ప్రశ్నించారు. సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. శనివారం ఉదయం 6 గంటలకే చంద్రబాబును అరెస్ట్ చేశామని.. 24 గంటల్లోపు కోర్టులో ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని అరెస్ట్ చేశామన్నారు. చంద్రబాబును ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని.. ఆయన హక్కులకు భంగం కలిగించేలా సీఐడీ పోలీసులు వ్యవహరించారని సిద్ధార్థ లూథ్రా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేశారని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సీఐడీ అధికారుల ఫోన్ సంభాషణలను కోర్టుకు సమర్పించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ క్రమంలో సీఐడీకి న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. 2021లో కేసు పెడితే ఇప్పటి వరకు చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరును ఎందుకు చేర్చలేదని కోర్టు ప్రశ్నించగా.. రిమాండ్ రిపోర్ట్‌లో అన్ని అంశాలు చేర్చామని అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి తెలిపారు. ఈ క్రమంలో 409 సెక్షన్‌పై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. మధ్యలో న్యాయమూర్తి పలుమార్లు విరామం ఇచ్చారు. సుమారు గంటపాటు భోజన విరామం అనంతరం తిరిగి మధ్యాహ్నం 1.45 గంటల ప్రాంతంలో వాదనలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత సుమారు మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వాదనలు ముగిశాయి. ఉదయం నుంచి సుమారు 6.30 గంటల పాటు ఈ వాదనలు కొనసాగాయి. ఆ తర్వాత చంద్రబాబుకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

# G20 సమావేశాలు ఈ శతాబ్దిలో అత్యంత విజయవంతమైనవి

- జీ20లో ఆఫ్రికన్ యూనియన్‌కు స్థానం
- ఇకజీ 21 గ్లోబల్ సౌత్' గొంతుక వినిపించడంలో దేశ అంకితభావం
- ప్రపంచాభివృద్ధిని దృష్టిలో సమగ్ర రైలు, షిప్పింగ్ కనెక్టివిటీ నెట్‌వర్క్
- సాంస్కృతిక ఆస్తుల అక్రమరవాణాపై ఉక్కుపాదం
- విలువైన వస్తువులను సంబంధిత దేశాలకు అప్పగింపు



న్యూ ఢిల్లీ,విశాలభారతి: జీ20 సమావేశాల బాధ్యతను, భారతదేశం స్వీకరించినప్పటి నుంచీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వసుధైక కుటుంబకం' స్ఫూర్తిని ప్రపంచమంతా వ్యాప్తం చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు.ఆదివారం మీడియాతో మాట్లాడుతూ భారత్‌లో అనేక రంగాలు, వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించి దాదాపు 225 సమావేశాలు, 60కిపైగా నగరాల్లో జరిగాయి. వీటిలో దాదాపు 115 దేశాల నుంచి 25వేలకు పైగా మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటినుంచీ ఢిల్లీలో ముగింపు సమావేశాలు విజయవంతం కావడంలో.. ప్రజల సహకారం చాలా కీలకంగా ఉందని తెలిపారు. దీని కారణంగానే.. 21వ శతాబ్దిలోనే అత్యంత ప్రభావవంతమైన, విజయవంతమైన సమావేశాలను దేశం మిగతా 2లో



# దేశం పేరు మార్చడమేంటి?

- చరిత్రను కూడా మారుస్తారా?
- అధికారం కోసం బీజేపీ అరాచకం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

వెబ్ డెస్క్, విశాలభారతి: ఆంగ్లంలోనూ ఇండియా పేరును 'భారత్'గా మార్చే యోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న రాహుల్ పారిస్‌లోని సైన్సెస్ పీఓ యూనివర్సిటీలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. భారత్ పేరు మార్పిడిని ప్రస్తావిస్తూ.. మోదీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. దేశం పేరు మార్చేందుకు ప్రయత్నిస్తున్న వారు వాస్తవానికి చరిత్రను కూడా తిరస్కరిస్తున్నారని రాహుల్ అన్నారు. పేరు మార్పిడి అనేది మన దేశ ఆత్మపై దాడి చేయడం లాంటిదేనని దుయ్యబట్టారు. ఈ చర్యకు వారు (కేంద్ర ప్రభుత్వం) భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని.. త్వరలోనే ఈ విషయాన్ని మిగతా 2లో



# కాంగ్రెస్‌తోనే కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్ కు బీఆర్ఎస్ చేసిందేంటి
- కొడంగల్ ను రెవెన్యూ డివిజన్ చేయలేదేం
- నియోజకవర్గాన్ని ముక్కలు చేసి 2 జిల్లాల్లో కలిపారు
- ఆ మూడు నియోజకవర్గాలకేనా మీరు సీఎం, మంత్రులు?
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కు రేవంత్ ప్రశ్న
- విజయభేరి సభకు భారీగా తరలిరండి

2లో



# రైతుల కోసం ఏం చేశారు?

ఎరువుల ఎందుకు ఇవ్వడం లేదు

వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల

మిగతా 2లో

## రోజుకో డిక్లరేషన్ ప్రకటించే కాంగ్రెస్ ను

# ప్రజలు నమ్మేస్థితి లేదు

- ఎన్నికల కురుక్షేత్రంలో గెలిచేది ధర్మమే
- ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు, శ్రీనివాస్ యాదవ్‌లు



సిద్దిపేట,విశాలభారతి: సిద్దిపేట జిల్లాలో మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిద్దిపేట చింతల్ చెరువులో 52 వేల చేప పిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో ముడోసారి గెలిచేది బీఆర్ఎస్ పార్టీనని.. రాష్ట్ర ప్రజలు సెల్ఫ్ డిక్లేర్ చేసుకున్నారని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ మహా రేణుకా ఎల్లమ్మ దేవి గౌడ కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులకు గుర్తింపు కార్డులను మిగతా 2లో

# బీజేపీ టికెట్ల కోసం భారీ పోటీ..

## 119 నియోజకవర్గాల నుంచి మొత్తం 6003 అప్లికేషన్లు

హైదరాబాద్,విశాల భారతి: బీజేపీ అసెంబ్లీ టికెట్ కోసం ఇవాళే లాస్ట్ డేట్ కావడంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఇవాళ ఒక్క రోజే 2781 దరఖాస్తులు వచ్చాయి. సెప్టెంబర్ 4 నుంచి 10 వరకు మొత్తం 6003 దరఖాస్తులు వచ్చాయి. 119 నియోజకవర్గాలకు గాను బీజేపీకి 6003 అప్లికేషన్లు వచ్చాయి. దుబ్బాక నుంచి రఘునందన్ రావు, శేర్లింగంపల్లి గజ్జల యోగానంద్, రాజేంద్ర నగర్ నుంచి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ నుంచి మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, షాద్ నగర్ నుంచి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి, సనత్ నగర్ నుంచి ఆకుల విజయ, జనగామ నుంచి బేజాది బీరప్ప, పాలకుర్తి నుంచి యొడ్ల సతీష్ కుమార్, ముషీరాబాద్ నుంచి బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి, గాంధీ నగర్ కార్పొరేటర్ పావని అప్లై చేశారు.

# సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

- పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకోవాలి
- చరిత్ర వక్రీకరణకు కొందరి కుట్ర
- ఐటీ మంత్రి కేటీఆర్

2లో

## దేశం పేరు మార్చడమేంటి?

**మొదటి పేజీ తరువాయి**

గ్రహిస్తారని అన్నారు. ''భారత రాజ్యాంగం ప్రకారం ఇండియా, భారత్ రెండు పేర్లను ఉపయోగించవచ్చు. నిజానికి ఇది సరైనదే. కానీ, కేంద్ర ప్రభుత్వం దేశ పేరును మార్చేందుకు యత్నిస్తోంది. ప్రస్తుతం ఈ అంశం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనేదే ముఖ్యం. బహుశా విపక్ష కూటమికి ఇండియా అని పేరు ఉండడం మోదీ సర్కారుకు నచ్చలేదేమో. అందుకే వారు ఏకంగా దేశం పేరు మార్చే ప్రయత్నం చేస్తున్నారు'' అని రాహుల్ విమర్శించారు. అదేవిధంగా అధికారంలో ఉన్న భాజపా, రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్‌లు దేశంలోని మైనారిటీలను అణచివేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారం కోసం ఎలాంటి చర్యలకైనా పాల్పడుతుందని అన్నారు. అయితే, ఇండియా కూటమి ఈ ప్రయత్నాలు ఫలించకుండా చేస్తోందన్నారు.

**మా దేశానికి వస్తే పుతిన్‌ను అరెస్టు చేయబోం: బ్రెజిల్**

ప్రతి ఒక్కరూ ఇది ఆలోచించాలి ''ప్రపంచంలో అతి పెద్ద తయారీ పరిశ్రమగా చైనా గుర్తింపు పొందింది. అమెరికా, యూరప్, భారత్‌లోని ప్రతి ఒక్కరూ దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. నేడు చాలా వరకు వస్తువులు అన్నీ కూడా చైనాలోనే తయారవుతున్నాయి. వారు ఈ విషయంలో విజయం సాధించారు. కాబట్టి మనం కూడా వారితో పోటీ పడాలి. అందుకు ప్రజాస్వామ్యం, రాజకీయ స్వేచ్ఛ అవసరముంటుంది'' అని కాంగ్రెస్ అగ్రనేత పేర్కొన్నారు.

## రైతుల కోసం ఏం చేశారు?



విశాలభారతి, హైదరాబాద్: సీఎం కేసీఆర్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి విమర్శలు గుప్పించారు. "రాష్ట్రంలో కేసీఆర్ పాలన ఎట్లున్నదో సొసైటీల ముందట. ఎరువుల కోసం నిలుసున్న రైతన్నలను అడిగితే తెలుస్తది. ఇదేనా దొరా.. మీరు చెప్తున్న రైతు రాజ్యం?. ఎరువుల కోసం పడిగాపులు కాయడమేనా రైతు సంక్షేమం?. పంట పండించేందుకు సాయం లేదు. పండిన పంట కొనేందుకు దిక్కులేదు. రాష్ట్ర రైతులకు 26 లక్షల టన్నుల ఎరువులు ఉచితం అని ఊదరగొట్టారు. 55 లక్షల రైతు కుటుంబాలకు ప్రయోజనం అన్నారు. కేసీఆర్ పుట్టిందే ఇందుకోసం అని గప్పాలు కొట్టారు. ఏ రాష్ట్రం అమలు చేయలే అంటూ గొప్పలు చెప్పారు. ప్రగతి భవన్ వేదికగా, రైతుల సాక్షిగా హామీ ఇచ్చి ఆరేండ్లు దాటినా దొర మాటకు విలువ లేదు. ఇచ్చిన హామీ నెరవేర్చాలన్న చిత్తశుద్ధి లేదు. ఉచితం మాట అటుంచితే ఎరువులు కొందామన్నా దొరకని పరిస్థితి. రైతును రాజు చేశానని గప్పాలు కొట్టుకుంటూ ఎరువుల కోసం సొసైటీల ముందట నిల్చోబెట్టారు. యూరియా కొరతతో ఇబ్బందులు పడుతుంటే రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. కేసీఆర్ పుట్టిందే రైతులను నట్టేట ముంచడానికి అని నిరూపించిన దొర చంద్రబాబు. మీ రాజకీయాలు పక్కనబెట్టి రైతులు పడుతున్న కష్టాలను చూడండి. తక్షణమే ఎరువుల కొరత లేకుండా చూడండి. ఈ ఖరీఫ్ కైనా ఉచిత ఎరువులు ఇచ్చి మాట నిలబెట్టుకోండి." అని షర్మిల సూచించారు.

# కాంగ్రెస్‌తోనే కొడంగల్ అభివృద్ధి



**హైదరాబాద్,విశాలభారతి:** కొడంగల్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ను అభివృద్ధి చేస్తామన్న బీఆరెస్ నేతలు ఐదేళ్లలో నియోజకవర్గానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఆదివారం జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్ పేట్, దౌల్తాబాద్ నియోజకవర్గాలకు చెందిన పలువురు బీజేపీ, బీఆరెస్ నేతలు కాంగ్రెస్ లో చేరారు. కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొడంగల్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని చెప్పిన కేటీఆర్... నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తన హయాంలో తీసుకొచ్చిన వేటినీ బీఆరెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పడావు పెట్టారని, బొమ్రాస్ పేట్, దౌల్తాబాద్ లలో జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయలేదన్నారు. వికారాబాద్‌తాండూర్ రైల్వే లైన్ కు ఇప్పటికీ మోక్షం లభించలేదని ఎద్దేవా చేశారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి మాట అటుంచితే నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేసి రెండు జిల్లాల్లో కలిపారన్నారని అవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న ప్రాంతాలను రెవెన్యూ డివిజన్లుగా మార్చిన ప్రభుత్వం... కొడంగల్ ను ఎందుకు రెవెన్యూ డివిజన్ చేయలేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చే బీఆరెస్ నేతలను కొడంగల్ కు ఏం చేశారో నిలదీయాలన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాలకే ఎక్కువ నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కేవలం ఆ మూడు నియోజకవర్గాలకే సీఎం, మంత్రులుగా పనిచేస్తున్నారని విమర్శించారు. కొడంగల్ రాష్ట్రంలో భాగం కాదా అని ప్రశ్నించారు.కొడంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని, అప్పుడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నెల 17న సోనియా గాంధీ తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో జరిగే విజయభేరి లో 5గ్యారంటీలను ప్రకటించనున్నారని తెలిపారు. వేలాదిగా తరలివచ్చి విజయభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# G20 సమావేశాలు ఈ శతాబ్దిలో అత్యంత విజయవంతమైనవి

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించగలిగిందని పేర్కొన్నారు.వచ్చే రెండేళ్లపాటు జీ20 (ఆఫ్రికా యూనియన్ చేరిన తర్వాత జీ21గా మారింది) సమావేశాలను నిర్వహించనున్న బ్రెజిల్, ఆ తర్వాత దక్షిణాఫ్రికా దేశాలు.. 'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్'ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తాయి. ప్రపంచదేశాల ఐక్యత, పరస్పర సహకారానికి భారత దేశం నేతృత్వం వహించడానికి ఢిల్లీలో జరిగిన జీ20 సమావేశాల ముగింపు భేటీ ద్వారా ఏకగ్రీవ ఆమోదం లభించింది. ప్రపంచంలోనే ప్రభావవంతమైన నాయకులందరూ ఒకేతాటిపైకి వచ్చి.. భవిష్యత్తు కోసం కలిసి నడిచేందుకు సిద్ధమయ్యారు. నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పరస్పర సమన్వయంతో పనిచేసేందుకు ఆమోదం తెలపడం.. ఈ సమావేశాల వేదిక ద్వారా అంతర్జాతీయ సహకార స్ఫూర్తిని చాటిచెప్పిందని పేర్కొన్నారు.

జీ20 లోకి ఆఫ్రికన్ యూనియన్‌ను శాశ్వత సభ్య దేశంగా చేర్చుకునే విషయంలో అన్ని సభ్యదేశాల ఆమోదాన్ని పొందడం ద్వారా 'గ్లోబల్ సౌత్' గొంతుక వినిపించే విషయంలో భారతదేశ అంకిత భావాన్ని స్పష్టం చేసినట్లయింది సంతోషం తెలిపారు. అమెరికా, యురోపియన్ యూనియన్, భారత్, సౌదీ అరేబియా, గల్ఫ్, ఇతర ఇస్లామిక్ దేశాలను కలుపుతూ సాగే సమగ్రమైన రైలు, నౌకాయాన (షిప్పింగ్) కనెక్టివిటీ నెట్‌వర్క్‌ను జీ20 సమావేశాల్లో ప్రకటించడం అంతర్జాతీయ అనుసంధానతలో ఓ మేలి మలుపు. పరిపూర్ణమైన భాగస్వామ్య విధానంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ జరగనున్నాయి. మన పక్కదేశం.. అప్పుల్లో కూరుకుపోయిన మన దాయాది దేశంలో ఇలాంటి రైలు నెట్‌వర్క్ కోసం ప్రయత్నించినా.. ఒకరిపై ఒకరికి విశ్వాసం కుదరక ఎలాంటి పరిస్థితులు తలెత్తాయో మనకు తెలిసిందే. 'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్'ను చైనా, రష్యా దేశాలు కూడా అంగీకరించాయి. ఆ రెండు దేశాలతో మాట్లాడి ఏకాభిప్రాయం సాధించడం.. ఈ సమావేశాల ద్వారా సాధించిన మరో అద్భుతమైన విజయంగా చెప్పుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. 9 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాలు, ఆయన అంతర్జాతీయ దౌత్యం.. విశ్వ నాయకుడిగా ఆయనకున్న గౌరవ ప్రతిష్ఠలకు ఇదొక ఉదాహరణ మాత్రమే. సుస్థిర, సామాజిక, ఆర్థికాభివృద్ధిలో, సమృద్ధిని సాధించడంలో సంస్కృతిక, పర్యాటక రంగ ప్రభావంపై నేతలంతా ఏకాభిప్రాయానికి రావడం.. ఈ జీ20 దేశాల దేశాధినేతల సమావేశాల సందర్భంగా భారతదేశం సాధించిన కీలకమైన విజయంగా నిలవనుంది. జీ20 లీడర్స్ డిక్లరేషన్‌ను ఏకాభిప్రాయంతో ఆమోదిస్తున్న సందర్భంగా.. 'గోవా రోడ్ మ్యాప్ ఫర్ టూరిజం'ను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కీలకమైన అంశంగా' ప్రాధాన్యత ఇవ్వడం భారత దేశం సాధించిన గొప్ప విజయంగా చెప్పుకోవచ్చు. జీ20 సమావేశాలకోసం భారతదేశం ఎంచుకున్న ఇతివృత్తం (థీమ్).. 'వసుధైవ కుటుంబకం'కు అనుగుణంగా.. గోవా రోడ్ మ్యాప్.. సమాజం, ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ నిర్వహణలో పర్యాటక రంగం పాత్రను నొక్కి చెబుతుంది.సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే మార్గంగా 'సంస్కృతి'కి 'న్యూఢిల్లీ డిక్లరేషన్' సరైన గుర్తింపును కల్పించింది. తద్వారా.. 2030 అనంతర అభివృద్ధి ఎజెండాలో, భవిష్యత్తులో జరిగే చర్చల్లో సంస్కృతికి సముచిత స్థానం కల్పించేందుకు ఇదొక కీలకమైన మెట్టుగా నిలిచింది. ఈ సమావేశాల్లో యావత్ ప్రపంచ సమగ్ర, సంపూర్ణాభివృద్ధికోసం ఏకాభిప్రాయంతో, పరస్పర అంగీకారంతో తీసుకున్న నిర్ణయాల సంతృప్తితో.. వచ్చే ఏడాది జీ20 సమావేశాలను నిర్వహించనున్న బ్రెజిల్‌కు జీ20 నేతృత్వ బాధ్యతలను భారత్ అప్పగించింది.

## రోజుకో డిక్లరేషన్ ప్రకటించే కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు



**మొదటి పేజీ తరువాయి**

అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ రోజాశర్మ, శాసన మండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, గీతా పారిశ్రామిక కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవిగౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం పరిధిలోని సిద్దిపేట చింతల్ చెరువులో మంత్రులిద్దరూ కలిసి 52 వేల చేప పిల్లలను వదిలారు. సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సిద్ధిపేట, దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని 7200 మంది మత్స్యకారులకు మంత్రుల చేతుల మీదుగా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..గతంలో మత్స్యకారులకు సభ్యత్వం దొరకాలంటే కష్టంగా ఉండేదని..ప్రస్తుతం పరిస్థితులు మారాయని హర్షం వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులతో అన్ని రకాల ఉపయోగం ఉంటుందని వివరించారు. 8 వేల మందికి కార్డులు ఇచ్చామని తెలియజేశారు.

మహా భారతంలో ధర్మాన్ని అనుసరించిన పాండవులు కౌరవులపై గెలిచారని.. అలానే రాష్ట్రంలో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో గెలిచేది ధర్మమేనని హితవు పలికారు. కాంగ్రెస్ కౌరవుల పార్టీ అని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజుకొక డిక్లరేషన్ ప్రకటిస్తుందని.. ప్రజలు ఎవరూ నమ్మరని ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.2 కోట్లు మత్స్యకారుల సంక్షేమానికి ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కొనియాడారు. సిద్ధిపేట నుంచి విజయవాడ, మహారాష్ట్ర, పశ్చిమబంగాల్కు చేపలు ఎగుమతి అవుతున్నాయని పేర్కొన్నారు. దేశంలోనే చేపలు, రొయ్యలు, గొర్రెల పంపిణీ ఉచితంగా ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు.



### తిరుమల కొండపై రాజకీయ విమర్శలు సరికాదు

- తిరుమల పవిత్రతను కాపాడాలి
- ఎంపీ జోగినపల్లి సంతోష్

ఏపీ,స్టేట్ బ్యూరో: తిరుమల కొండను రాజకీయాలకు వాడుకోవడం బాధాకరమని రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కొండపై రాజకీయ విమర్శలు సరికాదన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎంపీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. తిరుమల పవిత్రమైన పుణ్యక్షేత్రమన్నారు. కొందరు వ్యక్తులు కొండపై రాజకీయ కార్యకలాపాలు నిర్వహించడం, రాజకీయ వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. భక్తిభావం తొణికిసలాడాల్సిన చోటును రాజకీయాలకు వేదికగా చేసుకోవడం భావ్యం కాదన్నారు. తిరుమల కొండ పవిత్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలు చేసే వారిని నిరోధించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొండపై రాజకీయాలు చేయకుండా కఠిన నిబంధనలు రూపొందించాలని ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టీటీడీ ఈఓ ధర్మారెడ్డిని కోరారు.

# తెలంగాణలో నీలిజెండా ఎగరడం ఖాయం

- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఓ డ్రామా
- కమిషన్ల కోసమే సీఎం ప్రాజెక్టుల ప్రచారం
- ప్రాజెక్టులలో 30- 40% కమిషన్ దండుకున్నాడు



**ఆమనగల్లు,విశాల భారతి:** కమిషన్ల కోసమే సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల ప్రచారం చేస్తున్నాడని పనులు నత్త నడకన నడుస్తుంటే ఎందుకు పట్టించుకోలేదని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరుతో 30 40% కమిషన్ దండుకున్నాడని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఓ డ్రామా అని ఆయన ఆరోపించారు. బహుజన రాజ్యాధికార సాధనలో భాగంగా కల్వకుర్తి, అచ్చంపేట నియోజక వర్గాలలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన రంగారెడ్డి జిల్లా కడ్తల్ మండల కేంద్రంలో ఆదివారం ప్రారంభించారు. అనంతరం కడ్తల్, ఆమనగల్లులో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి, డిండి, కాలేశ్వరం ప్రాజెక్టులలో కాలువలు ఎందుకు తవ్వలేదని జలాశయాలు కడితే రైతులకు నీరు ఎలా అందుతుందని ఆయన ప్రశ్నించారు. భూగర్భ జలాల పెంపు అని చెబుతున్న సీఎం విజయనగర సామ్రాజ్యంలో, కాకతీయుల కాలంలో సైతం వర్షాలు కురిసాయని, సీఎం ఉన్నా లేకున్నా వర్షాలు కురుస్తాయని ఆయన చెప్పారు. ప్రాజెక్టుల పేరుతో కెసిఆర్ ఆర్భాటం, ప్రచారం చేసుకుంటున్నాడని కాలువలు ఎందుకు తవ్వలేదో రైతులకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో బహుజనవాదం రోజురోజుకు చాప కింద నీరులా విస్తరిస్తుందని, బీరు బిర్యానీ ఇవ్వకుండా గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కొండంత ఆశతో మన రాజ్యంలో మా బతుకులు మారుతాయని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీలి జెండాను ధరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సొంత కాళ్లపై బహుజన సామ్రాజ్యం స్థాపిస్తామని మహనీయులైన సర్దార్ పాపన్న గౌడ్, దొడ్డు కొమురన్న, బెల్లి లలిత, పండుగ సాయన్న ల ఆశయాలతో అంబేద్కర్, కాన్సిరాం, పూలే ఆశీస్సులతో రాజ్యాధికార సాధ్యమవుతుందన్నారు. అన్ని పార్టీలలోని బహుజన బిడ్డలు బహుజన సామ్రాజ్య స్థాపనకు కలిసి రావాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన, దొంగ కేసులు పెట్టిన, ఎన్ని బంద్ ల పథకాలు అమలు చేసిన తెలంగాణలో నీలి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బిఎస్పి అని అందుకు ప్రజలు అండగా నిలవాలని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవం

**పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకోవాలి • చరిత్ర వక్రీకరణకు కొందరి కుట్ర • మంత్రి కేటీఆర్**

**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:** దేశానికే ఆదర్శంగా నిలిచేలా జాతీయ సమైక్య దినోత్సవం సెప్టెంబర్ 17 వ తేదీన ఘనంగా నిర్వహిస్తామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.... తెలంగాణ భారత సమాఖ్యలో విలీనమైన 17న జాతీయ సమైక్యత దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకుంటారని చెప్పారు. ఆ రోజు ఘనంగా ఎక్కడికి అక్కడ సంబురంగా నిర్వహించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా హైదరాబాద్ నగరంలో జరిగే వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వమే పెద్ద ఎత్తున ప్రతి జిల్లా కేంద్రాలలో నిర్వహించే సంబరాలకు మంత్రులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేస్తారన్నారు. దీంతోపాటు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ జాతీయ సమైక్యతా దినోత్సవాల్లో పాల్గొనాలని కేటీఆర్ కోరారు. సమాజంలో ఉన్న యువత చరిత్రను మర్చిపోవద్దని గుర్తు చేశారు. ప్రస్తుతం చరిత్రను మరచివేసే విధంగా కొన్ని రాజకీయ శక్తులు యువతను ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. వీటిని తెలంగాణ సమాజం గమనిస్తోందని వాటి బారిన పడకుండా యువత, తెలంగాణ సమాజం ఉండాలని విజ్ఞప్తి చేశారు

**అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్దులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల్లో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్దులు లాగా ముందుకు వెళ్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ అభివృద్ధిని ఓర్వలేని రాజకీయ పార్టీలు ప్రతి అంశాన్ని రాజకీయం చేసే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్నాయని



విమర్శించారు. తెలంగాణ ప్రజలు సంబరంగా జరుపుకునే జాతీయ సమైక్యత దినోత్సవంపై కొన్ని పార్టీలు రాజకీయాలు చేసే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతి అంశానికి మతాన్ని జోడించి సమాజంలో చిచ్చుపెట్టే విచ్ఛిన్నకర శక్తుల కుట్రలను ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండాలన్నారు. 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజని, రాచరిక పరిపాలన నుంచి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిన రోజన్నారు. రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామిక స్వేచ్ఛ వైపు పరివర్తన చెందడానికి యావత్ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషి చేసిన మహోజ్వల సందర్భం అందరికీ గుర్తుంటుందన్నారు. రాష్ట్రంలో కొన్ని రాజకీయ పార్టీలు ప్రతి విషయానికి మతం రంగు పూస్తున్నారని తెలిపారు. వీటివల్ల సమాజం ఏ విధంగానో బాగుపడదని హెచ్చరించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడాలి తప్ప... ప్రజలను విచ్ఛిన్నం చేసే విధంగా రాజకీయాలు చేయొద్దని కోరారు. మనుషులను విడదీసే రాజకీయాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని యువతను కోరారు.

### చరిత్రను వక్రీకరించే ప్రయత్నం...

**జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబర్ 17 వ తేదీని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాలు, విచ్ఛిన్నకర శక్తులు పాల్పడుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఆనాటి చరిత్రతో, పరిణామాలతో సంబంధమే లేని అవకాశవాదులు, చిల్లర రాజకీయాలతో ఉజ్వలమైన తెలంగాణ చరిత్రను వక్రీకరించి మలినం చేసేందుకు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయన్నారు. అత్యంత మేధో సంపత్తితో, క్రియాశీలతతో చురుకుగా స్పందించే తెలంగాణ సమాజం.. అదే చైతన్యాన్ని ప్రదర్శించి.. తెలంగాణ జీవనాడిని కలుషితం చేయాలని చూస్తున్న విచ్ఛిన్నకర శక్తుల కుటిల యత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.**



# ఆత్మీయ కలయిక ఆనందాల వెల్లువ

- పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం
- 33 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ కళాశాల విద్యార్థుల కలయిక

**మణుగూరు, విశాల భారతి :**ఆత్మీయ పలకరింపులు అనురాగపు ఆలింగనాలతో ఆనందోత్సవాలు వెలివెత్తాయి. మూడు దశాబ్దాల ముచ్చట్లను జ్ఞాపకం చేసుకుంటూ ఆ మనుసులు పరవశించిపోయాయి. మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. సమ్మక్క సారక్క ఆలయ ప్రాంగణంలో శివం ఫంక్షన్ హాల్ లో 1988 90 ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పేరిట కలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కేరింతలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోహన్ రావు, భాగం రవి, బాబురావు, దామల్ల వెంకన్న, ఉమర్ నాగేశ్వరరావు, రమణ, రాజకుమార్, మహేష్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# 120 కుటుంబాలు హస్తం గూటికి

- పేదల పార్టీ హస్తం పార్టీ
- కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు కోరుకుంటున్నారు



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు మండలం కూనవరం గ్రామంలో కంగాల తాతారావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 120 కుటుంబాలు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో రెండు సార్లు వచ్చినా ప్రజలకు అభివృద్ధి జరగలేదు అన్నారు. వాళ్ళతో తిరిగే బడా బాబులకే అభివృద్ధి జరిగింది అని అన్నారు. పేద ప్రజలకి మేలు జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. 5 లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుంది, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా 5,00000 ఐదు లక్షలు, కుటుంబంలోని వృద్ధులు ఇద్దరు ఉంటే ఐదు వేలు.. ఒక్కరైతే నాలుగు వేల రూపాయలు అందిస్తుందని వారు తెలియజేశారు. ఇలాంటి ఎన్నో పథకాలని పేద ప్రజలకు అందించి పేదవారిని సంపన్నులుగా మార్చే కాంగ్రెస్ పార్టీ రావాలంటే ఈసారి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ లు ఎస్కే బాజీ, గోరంట్ల కనకయ్య, వీరంకి వెంకట్రావు గౌడ్, తరుణ్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, పాల్వంచ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**భువనగిరి టౌన్, విశాల భారతి**:ఐలమ్మ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రము లోని చల్లగురుగుల రఘుబాబు ఆధ్వర్యంలో అమ్మఒడి అనాధాశ్రయంలో పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లగురుగుల రఘుబాబు మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ బాటలో యువత, ప్రజలు, విద్యార్థులు నడవాలని.. ఆశయసాధనకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువరానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా శ్యామ్ గౌడ్, రత్నపురం పద్మ, బెండ సాయి సిద్ధార్థ, చల్లగురుగుల అద్విదా శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**శాలిగౌరారం, విశాల భారతి :** శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, బిఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు గద్దల లక్ష్మణ్ తో పాటు పలువురు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో చేరిన వారికి సముచితస్థానం ఉంటుందని.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వివిధ పార్టీలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో దశల వారికి అభివృద్ధి చేసుకుంటామన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బొడ్డు రవి, శ్రీను, శ్రీకాంత్, మహేష్, శంకరయ్య, సన్నీ, మధు, రాజేష్, సైదులు, శీను, లింగయ్య, తదితరులు ఉన్నారు.



# చాకలి ఐలమ్మ త్యాగం వృధా కానివ్వం

**తిరుమలాయపాలెం, విశాల భారతి:**భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజల పక్షాన నిలబడి తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ త్యాగం వృధా కానివ్వమని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో 38వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ.. వీర వనిత రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఆయన ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరారు. నిజాము నవాబుల వ్యతిరేకంగా విరోచితంగా సాగిన రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో పోరాడిన వీర వనిత ఆమె ఆశయాలను ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగాటి సురేష్, కొమ్ము నాగేశ్వరరావు, సోమపువ్వు రాము, సీమ మధు, కొమ్ము కిరణ్, గుండు నాగరాజు ఏనుకూరు నాగరాజు, రాజేషు, సుంచు మహేష్, వెంకన్న, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో
# రజకుల హక్కులను సాధించుకుందాం

**మహబూబాబాద్, విశాల భారతి**:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తమ హక్కులను సాధించుకునేందుకు రజకులు సమాయత్తం కావాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నలుగురి రామలింగం పిలుపునిచ్చారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సభను తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ పోరాట యోధురాలు అందరికీ ఆదర్శనీయురాలు నిజాం నిరంకుశ పాలనకు, విసునూర్ దేశ్ ముఖ్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహిళ ఆమె భావితరాలకు స్ఫూర్తి నింపిందని వారు తెలిపారు. వారి కోసమై ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని.. అలాగే పెన్షన్ వర్తింపచేయాలని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని దోబీఘాట్ నిర్మాణాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రామ సహాయం కిషోర్ రెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేష్, తొర్రూరు మండల అధ్యక్షుడు నిమ్మల సోమయ్య కార్యదర్శి పొడగంటి శేఖర్ సహాయ కార్యదర్శి చింతల మధు, సంఘ నాయకులు, చింతల రాజు, చింతల వెంకన్న, సంతోష్, రామకృష్ణ, సైదులు, ఉప్పలయ్య, బిక్షం, మురళి, అంజయ్య, కృష్ణ, నరేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఉద్యమం స్ఫూర్తిదాయకం

**భద్రాచలం, విశాల భారతి:** ఐటిడిఏ లో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలబడి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అధికారిక పనులపై ఉన్నందున ఆయన ఆదేశానుసారం వర్ధంతిని నిర్వహించి.. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని, 1919 సంవత్సరంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగో సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందని అన్నారు. ఐలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులతో కలిసి దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంపిణీ చేసిందని, అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచిందని అన్నారు. అయిలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు 4,000 మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పవర్ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఇతర శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం

- బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు
- దేశం చూపు తెలంగాణ వైపు
- నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ఎజెండ

**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సమక్షంలో బూర్గంపాడు మండలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సుమారు 30 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం ఫలాలు అందుతున్నాయి అని అన్నారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు అని తెలిపారు. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. రాష్ట్రంలో 44 లక్షల మంది ఆసరా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమే అన్నారు. రానున్న రోజులలో పినపాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి



**భువనగిరి టౌన్, విశాల భారతి:**యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తీ ఆధ్వర్యంలో హాత్ జోడో, బూత్ జోడో డోర్ టు డోర్ కంపెనీగ్ భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని డోర్ టు డోర్ కంపెనీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి యనగండ్ల సుధాకర్, భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు, శ్రీలత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# చాకలి ఐలమ్మ ఉద్యమం మరువరానిది

**రామన్నపేట, విశాల భారతి:**రామన్నపేట పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా సుభాష్ సెంటర్ దగ్గర చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు కొండూరు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఐలమ్మ పోరాటపటిమను తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు బందెల రాములు, బద్దుల రమేష్, బొడ్డుపల్లి లింగయ్య, మాంద్ర మల్లేశం, దావునూరి నరేష్, దామెర నరసింహ, అక్కెనపల్లి ఈశ్వర్, ఆవుల నరేందర్, నోముల శంకర్, మామిళ్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేటలో ఘనంగా బోనాల పండుగ

**రామన్నపేట, విశాల భారతి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా రామన్నపేట మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో మహిళలు గ్రామదేవతలకు భారీ ఎత్తున బోనాలు సమర్పించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఉదయం నుంచే ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పిల్లా పాపలను చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారికి మొక్కుకున్నారు. సాయంత్రం మహిళలు భారీ సంఖ్యలో బోనాలెత్తి డప్పు చప్పుళ్లు, ఆట పాటలు, శివసత్తుల పూనకాల నడుమ కోడిపుంజులు, మేకపోతులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుతో ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, కోడిపుంజులు, మేకపోతులను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గాలకు బిజెపి అభ్యర్థిగా
# జోగి వెంకటేష్ దరఖాస్తు

**తిరుమలాయపాలెం,విశాలభారతి:**పాలేరు, కొత్తగూడెం నియోజకవర్గం బిజెపి పార్టీ తరపున అవకాశం కల్పించాలని జోగి వెంకటేష్ ఆదివారం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈటల రాజేందర్ ఆశీస్సులతో చలకొయ్యలపాడు గ్రామం ముదిరాజు సంఘానికి అధ్యక్షుడిగా ఉంటూ బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ బిజెపి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ దేశానికి బిజెపి పార్టీ న్యాయం చేయగలరని భరోసా ఇస్తూ రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం పాలేరు నియోజకవర్గాల్లో తనకు అవకాశం ఇవ్వాలని దరఖాస్తు చేశారు. పాలేరు నియోజకవర్గంలో తమ సామాజిక కులం ఎక్కువ ఉన్నందున పాలేరు సీటు తనకి ఇస్తే తన గెలుపు నల్లేరు మీద నడకే అని ఆయన తిరుమలయపాలెంలో విలేకరులతో తెలిపారు. ఈటెల రాజేందర్ ఆశీస్సులతో తనకు టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిజెపి నిర్మల్ జిల్లా ఇంఛార్జిగా మల్లారెడ్డి



**మంచిర్యాల,విశాలభారతి:**భారతీయ జనతాపార్టీ నిర్మల్ జిల్లా ఇంఛార్జి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు ముల్కల్ల మల్లారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నియమిస్తున్నట్లు ప్రకటించారు. మల్లారెడ్డి పార్టీకి చేస్తున్న సేవల్ని గుర్తించి ఆయనను ఆ పదవికి నియమించారు. ఆయన ఇప్పటి వరకు అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. 2014లో మంచిర్యాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అనంతరం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలించడానికి నిర్మల్ జిల్లా ఇంఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు తనను ఇంఛార్జిగా నియమించినందుకు రాష్ట్రఅధ్యక్షులు కిషన్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.





# దేవాలయాలు.. దేవుళ్ళపై రాజకీయాలా?

- పార్టీ కండువాలు కప్పుకొని గుళ్ళకు పోతారా?
- చెప్పులు వేసుకొని బోనం ఎత్తుతారా?
- వేద పండితులను అవమానిస్తారా?

పాలకుర్తి, విశాల భారతి: జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని రాములవారి గుట్టమీద దిగ్విజయంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగింది. మంత్రి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు దంపతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ ఇతర అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి నియోజకవర్గంలో రాజకీయ నాయకుల పగటి వేషాలు బాధించాయి. కొందరు స్వార్థ పూరితంగా, కుట్ర పూరితంగా రాజకీయం చేస్తున్నారు. ఇలాంటి దుష్ప్రచారం నమ్మవద్దు అని గ్రామ ప్రజలకు, భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. చెప్పులు వేసుకొని బోనం ఎత్తిన వాళ్ళు కూడా నీతులు చెబుతున్నారు. వల్మిడిలోని రాములవారి గుడి పురాతనమైనది. ఇక్కడి చరిత్ర ఎంతో ఘనమైనది. నేను ఇక్కడ ఎమ్మెల్యే అయ్యే నాటికి పరిస్థితి ఘోరంగా ఉండేది. ఇవ్వాళ ఎలా ఉందో చూడండి. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. సీఎం కెసిఆర్ సహకరించారు. వల్మిడి చరిత్రను ప్రపంచానికి తెలియజేసే విధంగా సుమారు 50 కోట్ల రూపాయలు వెచ్చించి గుడిని గుడి చుట్టూ రోడ్డు నిర్మించామని చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ, వల్మిడి దేవస్థాన చైర్మన్ జై హింద్ స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు

**మఠంపల్లి, విశాల భారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి సైదులు చాకలి ఐలమ్మ ఫోటోకి పూలమాల వేసి 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటే విధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. ప్రతి ఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో ఎంపీటీసీ కుందూరు వెంకట్ రెడ్డి, చిలక సతీష్,సాముల వెంకటేశ్వర రెడ్డి, నబి, జయరాజ్ , కుల సంఘం నాయకులు మల్లయ్య, మట్టయ్య, సోమశేఖర్, శ్రీకాంత్, మధు, ఉపేందర్, మహేష్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు బిసి బంధు అర్హులకు ఇవ్వాలి

**టీపీసీసీ ఉపాధ్యక్షులు పట్లోల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్,విశాలభారతి:** అర్హులైన వారి అందరికీ దళిత బంధు, బీసీ , మైనార్టీ బంధు ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పట్లోల సంజీవ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కంగ్టి ముర్కుంజాల గ్రామస్తుల దళిత బంధు బిసి బందు గ్రామంలో అనర్హులకు ఇచ్చారని పిసిసి ఉపాధ్యక్షుడు పట్లోల సంజీవరెడ్డికి తెలిపారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారికి దళిత బంధు బిసి బంధు, ఇచ్చారని తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ దళిత బంధు బిసి బంధు ఇవ్వాలన్నారు. 9 సంవత్సరాల పూర్తి అయినప్పటికీ ఏ సంక్షేమ పథకం పూర్తి కాలేదని, కొత్త పథకాలు తెచ్చి ప్రజలకు మభ్యపెడుతున్నారని అన్నారు. దళిత బంధు బిసి, మైనార్టీ బంధు కావాలని ఎమ్మెల్యే అడుగుతే కాంగ్రెస్ నాయకులు పంపించినారా..? ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మోచేయికి బెల్లం పెట్టి మూతి నాకినట్లు బిసి బంధు ఇచ్చారని విమర్శించారు. మీ సర్పంచులకు, ఎంపిటిసి లకు మీ జెడ్పిటిసి లకు మాత్రమే దళిత బంధు బిసి బంధు ఇచ్చారని, నిరుపేదలకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 9 ఏళ్ల పాలలో ప్రజలు విసిగి చెందిన కాంగ్రెస్ వైపు చూస్తున్నారు అన్నారు. సర్పంచులు అసంతృప్తితో ఉండి కాంగ్రెస్ లోకలవడానికి సిద్ధంగా ఉంటే, సర్పంచులకు మభ్యపెట్టి చెక్ పవర్ తీసేయమని భయపెట్టి భయభ్రాంతులకు గురిచేసినారన్నారు. మీలాగా అక్రమ సంపద సంపించి భూ దందాలుచేసి అక్రమాస్తులు సంపాదించారని, మా కాంగ్రెస్ లొ అలాంటి ఆస్తులు సంపాదించలేదన్నారు. ప్రభుత్వం కొనఊపిరిలో ఉన్నది కాబట్టి, సంక్షేమ పథకాలు గాని నిజంగా ఎవరికి ఆరులకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలోఅన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ పథకాలు అందాలనేదే మా లక్ష్యం అన్నారు. ఆర్డిఓ వెంకటేశం కు ఫోన్ చేసి దళిత బందులో అవుకతోకలు జరుగుతున్నాయని, గ్రామంలోని అర్హులైన వారందరికీ ఇవ్వకుండా అనర్హులకు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**వాజేడు, విశాల భారతి:** వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని.. ఆమె ఆశయ సాధన కోసం ఎప్పుడైతే కృషి చేస్తాము అప్పుడే ఆమెకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లూరి సతీష్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య, రజక సంఘం నాయకులు ప్రసాద్ మల్లికార్జున్ శ్రీను, నాగయ్య, గిరిజన సంఘం నాయకులు నల్ల బోయిన సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బొగత జలపాతం వద్ద సండే సందడి

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బోగత జలపాతం వద్ద పర్యాటకులు సందడి చేశారు. రాష్ట్ర నలుమూలల నుండి పర్యాటకులు అత్యధికంగా తరలిరావడంతో చీకుపల్లి బోగత జలపాతం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో తరలివచ్చిన పర్యటకులు మొదట జలపాతం లోయలో జలకాలాడుతూ ఆనంద కెరటాల్లో మునిగి తేలారు. స్నానాలు ఆచరిస్తూ భవతా అందాలను తిలికించి ఆహ్లాదాన్ని పొందారు.



## సాయుధ పోరాటంలో నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ

**రజక సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

**మంచిర్యాల,విశాలభారతి:** తెలంగాణ రజక సంఘల సమితి అధ్యక్షులు తంగాల్లపెల్లి బాపు ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోనీ నస్పూర్ లో ఘనంగా చాకలి వర్ధంతి వేడుకలు జరుపుకున్నారు. అధ్యక్షులు బాపు,మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ లు ఐలమ్మ ఫోటోకు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బాపు మాట్లాడుతూ. దున్నే వాడిదే బూమి అని సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిప్పు రవ్వ చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య,మండల అధ్యక్షుడు దొద్దిపట్ల రవీందర్,పుట్టపాక తిరుపతి, దరుగుల పైడిద్య,బక్కయ్య,ఎనగందుల తిరుపతి, తంగాల్లపెళ్ళి లింగయ్య,సురేష్ తదితులున్నారు



## పోలీసులు ముమ్మర తనిఖీలు

**వాజేడు, విశాల భారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం వై జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం వాజేడు ఎస్సై ఇమ్మానియేల్ 163 జాతీయ రహదారిపై ముమ్మరంగ వాహన తనిఖీలు చేపట్టారు. అదేవిధంగా పేరూరు ఎస్సై గొర్లపల్లి రమేష్ చంద్రుపట్ల గ్రామ శివారులో వాహన తనిఖీలు చేపట్టారు. అటువైపుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీ చేశారు. చతిస్గడ్ సరిహద్దు ప్రాంతం కావడంతో మావోయిస్టు కదలికలపై నిగా పెట్టిన పోలీసులు వాజేడు మండలంలో వాహన తనిఖీలు ముమ్మరం చేసినట్టు తెలుస్తుంది. ఈ తనిఖీలలో సిఆర్పిఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ



**పాలకుర్తి, విశాల భారతి:** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్వగ్రామం జనగామ జిల్లా పాలకుర్తిలోని కాంస్య విగ్రహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూల మాల వేసి, పుష్పాంజలి ఘటించిచారు. ఈ సందర్భంగా మంత్రి.. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారీమణి చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా.. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కెసిఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వీర వనిత ధైర్య శాలి చాకలి(చిట్యాల) ఐలమ్మ అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను దేశ్ ముఖులను ఎదుర్కొన్నది. నిజాం పాలన విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలు ఐలమ్మ అని కొనియాడారు.

## రేషన్ బియ్యంలో వస్తున్న ప్లాస్టిక్ బియ్యం

**గ్యాస్ట్రిక్ సమస్యలతో నిరుపేద ప్రజలు ఆగం**



**దేవరుప్పుల,విశాలభారతి:** మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన గోరోజు సోమయ్య పోయిన నెలలో రేషన్ షాపులో బియ్యాన్ని తెచ్చాడు.ఆదివారం గోరోజు సోమయ్య భార్య పుష్పనీల బస్తాలో ఉన్న ఆ రేషన్ బియ్యాన్ని తీసి వాటిని కడిగి ఆరపోసి నేర్పుతుండగా ముద్దలు ముద్దలుగా చేతికి తగలగానే అనుమానం వచ్చి తన భర్తకు చూపెట్టింది.అతనికి కూడా అనుమానం వచ్చి ఇవి ప్లాస్టిక్ బియ్యంలా ఉన్నాయనుకొని వాటిని ఏరి నీళ్ళల్లో నానబెట్టగా ఆ బియ్యం ముద్దగా,మెత్తగా అయ్యేసరికి ఒక్కసారే భార్య భర్తలు కంగుతిన్నారు. ఈ సందర్భంగా పుష్పనీల మాట్లాడుతూ ఎప్పటిలాగే రేషన్ బియ్యాన్ని నీళ్లలో కడిగి ఆరబోసి చూస్తే మెత్తగా,ముద్దలు ముద్దలుగా ఉండే సరికి అనుమానం వచ్చి మా ఆయనను పిలిచి చూబెట్టానని,అందులో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని తెలియగా ఇవే బియ్యాన్ని మా కూతురు తీసుకెళ్ళిందని,ఫోన్ చేసి ఆ బియ్యాన్ని వాడోద్దని చెప్పానని తెలిపారు.



## బిజెపి ఏమ్మెల్యే అభ్యర్థిగా గాంధీయాదవ్ దరఖాస్తు

**సైదాపూర్,విశాలభారతి:** గత ఇరవై సంవత్సరాలుగా సీనియర్ బిజెపి నాయకులు మండలంలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన ముత్యాల గాంధీయాదవ్ ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయం హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఏమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారు. ఇరవై సంవత్సరాల నుండి భారతీయ జనతాపార్టీకి విధేయుడిగా ఉంటూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఒక సిన్సీయర్ కార్యకర్తగా పనిచేస్తున్నాను. హుస్నాబాద్ లో వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ పేద ప్రజలకు అండగా ఉంటున్నాను. నిత్యం సమస్యలపై, అధికార ప్రభుత్వం అవినీతి పై ప్రశ్నిస్తూ జనమే ఊపిరిగా, పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు పాత్ర పోషించాను. ఇరవై యేండ్ల నుండి పార్టీ జెండా తన భుజస్కందాలపై మోస్తున్నాను.అదే విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బిసి సామాజిక వర్గం ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున బిసి వ్యక్తి అయినందున తనకు కలిసివచ్చే అవకాశం ఉంది. కావున పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారు.



## సాయిధ పోరాట యోధురాలు ఐలమ్మ

- రజక సంఘం నాయకులు మునిగంటి కుమారస్వామి,చిక్కుల కిరణ్.

**సైదాపూర్,విశాలభారతి:** భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాముల పై రజాకార్లపై ఉక్కు పిడికిలి బిగించిన ఓరుగల్లు పోరు బిడ్డ,తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ అని రజక సంఘం నాయకులు మునిగంటి కుమారస్వామి అన్నారు. చాకలి ఐలమ్మ 38 వ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఏబీవీపీ నాయకులు చిక్కుల కిరణ్ మాట్లాడుతూ 1940 దశకంలో బడుగు బలహీన వర్గాల కోసం,దుక్కి దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూస్వాములకు,రజాకార్ల అఘాయిత్యాలకు,ఆగడాలకు అడ్డుకట్ట వేసిన చిట్యాల ఐలమ్మ సంపన్న వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగంచేసి తన కుటుంబాన్ని కోల్పోయిందన్నారు. అలాంటి వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతి సభలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిం దన్నారు. జయంతి వేడుకలను ఘనంగా,అధికారికంగా నిర్వహిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం కూడా ఐలమ్మ వీరగాథను పోస్టల్ స్టాంప్ రూపంలో విడుదల చేయడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్లాస్పూర్ మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్,శ్రీనివాస్,సంపత్,మహేష్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## కేసిఆర్ ప్రభుత్వం పై ఛార్జిషిట్ కరపత్రాలు

- ఆవిష్కరించిన పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్

**నారాయణఖేడ్,విశాలభారతి:** నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ లో పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ నారాయణఖేడ్ నియోజికవర్గంలోని మండలాల అధ్యక్షులులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రాములో బూత్ ఏజెంట్ ఎన్నుకోవాలి.ఓటర్ లిస్ట్ సవరణ చేయాలి, గ్రామ పంచాయతీ లో గాల పోస్ట్ లాద్వారా కాంగ్రెస్ పార్టీ పంపిన పోస్ట్ కార్డు లను పోస్ట్ లో వేయాలని అన్నారు. అదేవిదంగా ప్రభుత్వం పై ప్రకటించిన ఛార్జిషిట్ పత్రాలను ప్రతి గడప గడప అందించి ఛార్జిషిట్ నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ, సిర్గాపూర్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు మనీష్ పటేల్, పెద్ద శంకరం పేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, మనూర్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ పటేల్, నిజంపేట్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, సంజీవ్ పటేల్, పాల్గొన్నారు



## వెంపటిలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కమిటీ ఎన్నిక

**తుంగతుర్తి, విశాల భారతి:**మండల పరిధిలోని వెంపటి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహాల ఏర్పాటు కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా కొండగడుపుల నాగయ్య (మాజీ సర్పంచ్), అధ్యక్షుడిగా చిట్టిపాక మహేష్, ఉపాధ్యక్షులుగా పుల్లూరు రమేష్, పుల్లూరు వేణు, ప్రధాన కార్యదర్శులుగా పుల్లూరు అంబేద్కర్ తప్పెట్ల ఎల్లయ్య, జాజుగల శ్రీను, తప్పెట్ల నవీన్, కోశాధికారిగా కొండగడుపుల ఎల్లయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఆదివారం ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిటుపాక మహేష్ మాట్లాడుతూ.. అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక సభ్యులు చిటుపాక ప్రభాకర్, తెలంగాణ దళిత సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు చిటుపాక యాదగిరి, వార్డు సభ్యులు చిటుపాక శ్రీనివాస్, ఏవైసీ అధ్యక్షులు తప్పెట్ల దినేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అభయ యాప్

**బెల్లంపల్లి,విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆటోలకు వన్ టౌన్ సిఐ మరియు ఎస్ఐ ఆధ్వర్యంలో అభయ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ నెంబర్స్ ఆటోలకు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు మిగతా ఆటో డ్రైవర్లు వారి ఆటోలకు క్యూఆర్ కోడ్ నెంబర్స్ తప్పనిసరిగా తీసుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ కు మరియు కమిటీ సభ్యులకు తెలియజేశారు.



## ఆరాధ్య ఫౌండేషన్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**తుంగతుర్తి, విశాల భారతి:**కాశితండ గ్రామ పంచాయతీలో నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులు భూక్య గోపి, ఉపాధ్యక్షులు షేక్ సైదులు నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులను ఆరోగ్య ఫౌండేషన్ మండల అధ్యక్షులు అంబటి రాములు, ప్రసన్న కుమార్, ఫౌండేషన్ గిరిజన మోక్ష ఇంచార్జ్ జయపాల్ నాయక్ కండువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సికిందర్, రాజేష్, షేక్ మీరా సాబ్, గణేష్, నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**ఆమనగల్లు,విశాలభారతి:** ఆమనగల్లు పట్టణ సమీపంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ముర్తుజ పల్లి గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని చంద్రాయన పల్లి తాండ కు చెందిన జే. భాస్కర్ (45) అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా సూర్యలక్ష్మి కాటమిల్ వద్ద రోడ్డు దాటుతున్న అప్పలనాయుడు ను ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వెళ్తున్న అనిల్ కుమార్ కాటమిల్లుకు చెందిన అప్పలనాయుడు ను ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. భాస్కర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం కల్వకుర్తి ప్రభుత్వ తరలించినట్లు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమనగల్లు ఎస్సై బలరాం తెలిపారు





## బోనమెత్తిన పల్లెలు

**అమనగల్లు,విశాలభారతి:** అమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండల కేంద్రలలో ఆయా గ్రామ పంచాయితీలలో ఆదివారం ప్రజలు బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.తెల్లవారు జామునుంచే ఆలయాలకు భక్తుల రాక మొదలైంది. ఉదయం భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. మహిళలు బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ప్రదర్శనగా వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పథకాలుగానే మిగిలిపోతున్న సంక్షేమ పథకాలు

■ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ



**నూతనకల్, విశాల భారతి:**తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి, డబల్ బెడ్ రూమ్, పథకాలను బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడినవారికి ఇవ్వటం హేయమైన చర్య అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు దేశోజు మధు అన్నారు. స్థానిక నూతనకల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అన్ని పార్టీలలో లేదా గ్రామంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు వస్తే గ్రామంలోని పార్టీ పెద్దలందరూ కూర్చొని పార్టీకి కొన్ని తీసుకొని అందరికీ వర్తింపజేసే విధానం ఉండేది. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒంటెద్దు పోకడ వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఆర్థికంగా స్థిరపడిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయమం జరుగుతుంది. అందుకే బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన ఈనెల 13న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా ను దళితులు, బీసీలు, మైనార్టీలు, పేదలు, అందరు ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా అందరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయకపోతే 2023 డిసెంబర్ లో జరుగు ఎన్నికలలో తగు మూల్యం చెల్లించక తప్పదుఅని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు బోలగని రమేష్, గడ్డం శ్రీను, జటంగి సౌనయ్య, పంతం శీను, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేసుకుందాం

■ దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చిలుక రాజనర్సు

**బెల్లంపల్లి,విశాలభారతి:** బెల్లంపల్లి పట్టణంలో ఎస్సీకమ్యూనిటీ హాల్ లో దళిత సంఘాల ఐక్య వేదిక నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చిలక రాజనర్సు , గుమాస రాజం, గద్దల నారాయణ పాల్గొని గతంలో 20 సంవత్సరాల కింద కామ్రేడ్ గుండా మల్లేష్ హయాంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ని ర్మించడం జరిగిందని ఇప్పుడు ఈ కమ్యూనిటీ హాల్ శిథిల వ్యవస్థకు చేరిందని అన్నారు. దీనిని కొందరు యోగా కేంద్రంగా ఉపయోగించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని వాళ్ళకు చెందకుండా ఎస్సీ కమ్యూనిటీ హాల్ దళితులకే చెందాలని అన్నారు. కరెంటు, నీటి సదుపాయాలు మరియు మౌలిక సదుపాయాలు సరిగా లేవని బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కమ్యూనిటీ హాల్ దళితుల శుభకార్యక్రామాలకు, సామాజిక ఉద్యమాలకు సమావేశ కేంద్రంగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

■ సిఐ శంకరయ్య

**బెల్లంపల్లి,విశాలభారతి:**బెల్లంపల్లి పట్టణంలో, వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలలో ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిఐ శంకరయ్య తెలిపారు. గురువారం నాడు బెల్లంపల్లి 1వ టౌన్‌పోలీస్ స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా వినాయక మండపాలు ఏర్పాటు చేసినప్పుడు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. వినాయక మండపం నిర్వాహకులు ముందస్తుగా ఆన్లైన్ లో మండపం నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకుని అందుకు సంబంధించిన పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేయాలని వారు అన్నారు. మండపం నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని.. అదే విధంగా ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయడం మంచిది కాదని వారు అన్నారు. అదే విధంగా నవరాత్రులలో భాగంగా, నిమజ్జన సమయంలో కాని డీజె సౌండ్ పెట్టడానికి నిబంధనల ప్రకారం ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా మండపాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. మండప నిర్వాహణ కమిటీలో ముఖ్య సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లు విధిగా పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని, అదేవిధంగా నవరాత్రుల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వినాయక చవితి పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండపాల నిర్వాహకులు, ఎస్సై ప్రవీణ్ కుమార్, విక్టర్ పాల్గొన్నారు.




## వాసవి వనితా క్లబ్ సేవలు అద్భుతం

▶ శాసనసభ్యులు శానంపూడి

గరిడేపల్లి, విశాల భారతి:ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో వాసవి వనిత గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి గుడ్ విల్ విజిట్ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని మట్టి విగ్రహాలను పలువురికి అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి తో కలసి 104 మంది గర్భిణీ మహిళలకు నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య ఉపాధ్యాయులు తెలుగు పండిట్ తాటికొండ రామ్మూర్తిని పూలమాలలు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్పంచి త్రిపురం సీతారాం రెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు శ్రీరంగం కవిత రత్నాకర్, సెక్రటరీ కందిబండ రమాదేవి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### బోనాల పండుగ కార్యక్రమానికి హాజరైన పిల్లి రామరాజు యాదవ్

**నల్గొండ, విశాల భారతి:**నల్లగొండ మున్సిపాలిటీ ఇంద్రమ్మ కాలనీ, మమిళ్ళ గూడెంలో నిర్వహించిన ముత్యాలతల్లి బోనాల పండుగ మహోత్సవానికి తెరాస రాష్ట్ర నాయకులు ఆర్ కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు పట్టణ, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషలతో ఉండాలని కోరుకున్నారు. గుడి నిర్మాణానికి యాభై వేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ టీచర్లకు సౌత్ ఇండియన్ ఐకానిక్ అవార్డులు



**నల్గొండ, విశాల భారతి:**నల్లగొండలోని ఎస్ఆర్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులకు ప్రతిష్టాత్మక సౌత్ ఇండియన్ అవార్డులు వరించాయి. నల్లగొండ మండలం చర్లపల్లిలోని ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీలో ఈవిఎస్, టీచర్లుగా విధులు నిర్వహిస్తున్న రాపోలు శ్రీజగణేష్, సౌత్ ఇండియన్ ఐకానిక్ సంస్థ 2023 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఆదివారం గుంటూరులో ప్రదానం చేశారు. వీరిని ఎస్ఆర్ నల్లగొండ క్యాంపస్ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏఓ సరితారెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చెయ్యాలి

**మణుగూరు, విశాల భారతి :**తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో స్కీం వర్కర్ల శ్రామిక మహిళల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె బ్రహ్మచారి, ఏజె. రమేష్ పేర్కొన్నారు. ఆదివారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ సమాజంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ భూభాగంలో త్వరలో భూస్వాములు మహిళలను అనేక రకాలుగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని అన్నారు. అటువంటి అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత ఐలమ్మని అన్నారు. తెలంగాణ ప్రజలను వెట్టి చాకిరి నుండి భూస్వామ్య దోపిడీ నుండి కుల వివక్షత సామాజిక అసమానతలు తెలంగాణ ప్రజలను విముక్తి చేసిన ఘనత ఎర్ర జెండా కమ్యూనిస్టులకు దక్కుతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన ఐలమ్మ స్ఫూర్తిగా మహిళల సమస్యల పరిష్కారం పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఐలమ్మ చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ సహాయ కార్యదర్శి ధనలక్ష్మి కే సత్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్, సిఐటియు జిల్లా నాయకులు గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్, డి .వీరన్న, ఎం రేణుక, కే .చిలకమ్మా , కెవిపిఎస్ నాయకులు కొడిశాల రాములు, సిఐటియు నాయకులు నాగభూషణం, పోతురాజు శ్రీనివాస్, ఈశ్వరరావు ప్రసాద్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మకి ఘన నివాళి

**చండూరు, విశాలభారతి:**మునుగోడు నియోజకవర్గం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ సంఘం టౌన్ ప్రెసిడెంట్ భూతరాజు వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూతరాజు దశరథ, దేవయ్య అయితరాజు మల్లేష్ ,భూతరాజు పాండు, సతీష్, మామిడి రాజు భూతరాజు రవి, కొలుగురి రాంగోపాల్, నరేష్, స్వామి శ్రీకాంత్ రాజు పాల్గొన్నారు



## సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి

**మోతె, విశాల భారతి:** సూర్యాపేట జిల్లాకు కామ్రేడ్ ధర్మ బిక్షం పెరు పెట్టాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవ పురం ఎక్స్ రోడ్ లోని శ్రీనివాస పంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గౌడజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలకట్టే విజయ్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు గౌడల డిమాండ్లగా పద్దెనిమిది సంత్సరాలు నిండిన గౌడలకు లైసెన్సులు ఇవ్వాలని, సాధారణ బీమా ఐదు లక్షలు, గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూమిని తాటి, ఈత చెట్ల వనానికి కేటాయించాలని కోరారు. కోదాడ శాసనసభ సభ్యుడిగా బిసి బిడ్డకు అవకాశం ఇస్తే అగ్రకులాల అహంకార ధోరణితో మల్లయ్యపై విష ప్రచారం చేయడం యావత్తు బిసి సమాజాన్ని అనగతొక్కడనికి నిదర్శన మని ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్, చిత్తలూరి నారాయణ గౌడ్, గౌరవ సలహాదారులు బైరు మల్లయ్య గౌడ్, ఆకుల ఉప్పులయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న గౌడ్, కోశాధికారి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

**కోదాడ, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణలో.. కోదాడకు చెందిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు కోదాడ అసెంబ్లీ స్థానానికి బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గానికి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఎవరు లేరని.. ఇకనైనా వడ్డెర కులానికి సంబధించి తనకు కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ నుంచి అవకాశం ఇవ్వాలని కోరారు. కోదాడలో బిజెపి పార్టీ బలోపేతం కోసం తను అహర్నిశలు ఎంతో కృషి చేశానని.. జైలుకు కూడా పోయానని, ఆస్తులను కూడా ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తనకు అవకాశం ఇస్తే కోదాడలో బీజేపీ జెండా ఎగరవేస్తానని అన్నారు.

## శారీరక వ్యాయామానికి క్రీడలు ప్రతీకలు

- **ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు**
- **టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కోదాడ, విశాల భారతి:** నిత్యం క్రీడల సాధనతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల మైదానంలో కోదాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడా రంగా అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అనేక మండలాల్లో క్రీడా ప్రాంగణాలు మీని స్టేడియంలో నిర్మించామన్నారు. ప్రస్తుత ప్రజలు సామాజిక మాధ్యమాలతో కాలం గడుపుతూ శారీరక శ్రమకు దూరంగా ఉన్నారని, క్రీడలు మేధస్సుకు విజ్ఞానం పెంపుదలకు క్రీడల సాధన ఎంతో ఆవశ్యకమన్నారు. క్రికెట్ క్రీడలో జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, ప్రీమియర్ లీగ్ కెప్టెన్ కోదాడ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు షేక్ సిద్ధిక్ లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, కోదాడ క్రికెట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, కన్వీనర్ చందా శ్రీనివాసరావు, ప్రెస్ పబ్లిసిటీ ఇంచార్జ్ బడుగుల సైదులు, సభ్యులు తీగల నరేష్, నాగేశ్వరరావు, డి లక్ష్మీనారాయణ, ఖాజా, సురేష్, అంకిరెడ్డి, జబ్బార్, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని

## ప్రారంభించనున్న పొన్నంప్రభాకర్ గౌడ్

**యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనగోనీ మహేష్ గౌడ్.**

**సైదాపూర్,విశాలభారతి:** హుస్నాబాద్ నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బహుజన బిడ్డ తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్నారని యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ అనగోనీ మహేశ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా హుస్నాబాద్ గడ్డపైన ఎగరవేసి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పంతంగి అరుణరవీందర్ వీరగొని శంకర్ అనుగొని రమేష్ పాల్గొన్నారు..



## జర్నలిస్టులకు అండగా ఉంటాం

**జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్**

**కోదాడ, విశాలభారతి:** అనంతగిరి మండల కేంద్రంకు చెందిన పత్రిక విలేఖరి కొత్తపల్లి ఉపేందర్ అనారోగ్యానికి గురయ్యారు. కాగా విషయం తెలుసుకున్న జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ ఆదివారం ఉపేందర్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు తమ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు, జిల్లా ప్రెస్ క్లబ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ తంగెళ్ళపల్లి లక్ష్మణ్ చారి, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొలిచలం శ్రీను, కోదాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బూర సత్యనారాయణ, అనంతగిరి యూనియన్ అధ్యక్షుడు నకిరికంటి నాగేంద్రబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభ

**పాలకుర్తి, విశాల భారతి:** వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని సిపిఎం ఆధ్వర్యంలో గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసిన సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని మాట్లాడుతూ.. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేడు ప్రతి ఒక్కరు దొరల పాలనకి వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, అహల్య రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, జోగు ప్రకాష్, చిట్యాల సోమన్న, సుంచు విజేందర్, ఎండి షబానా, మునిగాల రమేష్, బెల్లంకొండ వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.



## మట్టి గణపతులను పూజించాలి

**జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు రామ సహాయం కిషోర్ రెడ్డి**

**మహబూబాబాద్, విశాల భారతి:** పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మట్టి విగ్రహాల రూపకర్త మల్యాల ప్రజాపతి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతుల సముదాయాన్ని తొర్రూర్ పట్టణ కేంద్రంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు రామసహాయం కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయకున్ని మట్టితో తయారు చేసి పూజించడం ద్వారా సత్ఫలితాలు లభిస్తాయని, అందరి ఆకాంక్షలు నెరవేరుతాయని తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందని, మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, స్థానికులు, ప్రజాపతి ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**కోదాడ, విశాలభారతి:** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద బతుకుల విముక్తి కోసం విరోచిత పోరాటం చేసి కుటుంబాన్ని కోల్పోతూ కూడా ఎంతో పోరాటం చేసిందని అన్నారు. అలాంటి వీర వనిత చాకలి ఐలమ్మ వారసులకు 115 అసెంబ్లీలలో ఒక్క సీటు కెటాయించలేదని కులాన్ని వృత్తి మాత్రమే పరిమితం చేయడం కోసం కుల పథకాలతో మభ్యపెడుతుందని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాటాలని స్ఫూర్తిగా తీసుకోని బహుజన రాజ్యం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి దశరద, జిల్లా ఈ సి మెంబర్ మాతంగి ఏసుబాబు, జిల్లా మహిళ నాయకురాలు అంతోటి జ్యోతి, నియోజకవర్గ అధ్యక్షులు కంభంపాటి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణ, నియోజకవర్గ నాయకులు, మండలఅధ్యక్షులు, కోదాడ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి(చిట్యాల) ఐలమ్మ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ.. రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు సోమయ్య, లచ్చయ్య ముత్తిలింగయ్య లక్ష్మీ నర్సయ్య, ఉప్పలయ్య కుమార్తె సోమ నర్సమ్మ 194044 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్ రజాకర్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ చేసిన ఆనాటి ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందని, ఆ తర్వాత మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి స్ఫూర్తి అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగ భూషణం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, బిసి సెల్ మండల అధ్యక్షులు భైకాని ఐలేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్ బైరు భార్గవ్ తదితర ముఖ్య నాయకులు పాల్గోన్నారు.



## ఎమ్మెల్యే రాజయ్యకు టికెట్ కేటాయించాలి

**జనగామ, విశాల భారతి :** జనగామ పట్టణంలో ఆదివారం బెడబుడగ జంగల ఆధ్వర్యంలో స్టేషన్ ఘణపురం నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ తాటికొండ రాజయ్యకు కేటాయించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనగామ పట్టణ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ వరకు కళాకారులు, కోలాటాలు, వేషధారణలతో చేశారు. ఈ సందర్భంగా బుడగ జంగాల జిల్లా నాయకుడు మనోహర్ మాట్లాడుతూ.. మా నాయకుడికె టికెట్ ఇవ్వాలని.. అన్ని కులాలతో పాటు, దళితులకె కాకుండా మమ్మల్ని కూడా అక్కున చేర్చుకున్నా ప్రజల నాయకులు మా ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య అని అన్నారు. ఎమ్మెల్యేగా తాను ప్రజలకు చాలా సేవలు చేశారని వారు ప్రజల అభ్యున్నతికి పాటుపడే నాయకుడని ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా తొలి ఉపముఖ్యమంత్రిగా స్థానం సంపాదించుకున్న మా రాజన్నకే మీరు మళ్ళీ అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా మీరు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే టికెట్ విషయంలో పునరాలోచించాలని కోరారు. మరపాక మనోహర్ , సిరిగిరి గాలయ్య, గడ్డం శ్రీనివాస్ , గువ్వల రవి, శ్రీహరి రాహుల్ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తుంది

**సిపిఐ(ఎం )రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**దేవరుప్పుల,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు అమరులైయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి ఐలమ్మ సభ అనంతరం జనగామ జిల్లా సిపిఐ(ఎం) కార్యకర్తలతో బైక్ ర్యాలీగా మండలంలోని ధర్మపురంకి వచ్చారు.గ్రామంలో దర్గ్యానాయక్ ను పరామర్శించి శాలువ కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. పార్టీలో పదవులు రాలేదని నిరాశతో ఉండే వారు ఒక్కసారి 106 సంవత్సరాలు నిండిన దర్గ్యానాయక్ పోరాట స్ఫూర్తి చూసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆనాటి కమ్యూనిస్టులు పార్టీ సిద్ధాంతలకు అంకిత భావంతో పని చేశారు కాబట్టే నేటికీ పార్టీ ఈ విధంగా కోనసాగుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యండి అబ్బాస్ ,జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ,కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ,రాయపర్తి రాజు ,ఇర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బుక్య చందు నాయక్ ,జోగు ప్రకాష్ ,చుంచు విజేందర్ ,పోదల నాగరాజు మండల నాయకులు పయ్యావుల బిక్షపతి ,బస్వ రామచంద్రు ,బత్తిని వెంకన్న ,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ధర్మారం చాకలి ఐలమ్మ వర్ధంతి

**అడ్డగూడూరు,విశాలభారతి:** అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ప్రజలు చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. దొరలను ఎదిరించి, పోరాడి రజాకార్ల నుండి స్త్రీలకు విముక్తి కల్పించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ యువత, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్య సేవలందించాలి

**ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు**

**మహబూబాబాద్, విశాల భారతి:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రుల నిర్వాహకులు కృషి చేయాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు అన్నారు. డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రిత హాస్పిటల్ ను హాస్పిటల్ వైద్యులు డా.ఎన్ వెంకన్న నాయక్, డాక్టర్ సుప్రితల సమక్షంలో ఉషా దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులు అందుబాటులోకి రావడం, నాణ్యమైన వైద్యం ప్రజలకు అందడం గర్వకారణమని తెలిపారు. గతంలో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్, హనుమకొండ, వరంగల్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని.. ఇప్పుడు తొర్రూరు వంటి ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్యం అందుతుందని గుర్తు చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని మెడికల్ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ పసుమర్తి శాంత, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డా. నాగవాణి, కౌన్సిలర్ గుగులోతు శంకర్, నాయకులు టీకూ నాయక్, భీకూ నాయక్, జాటోతు రమేష్, స్వామి నాయక్, స్థానికులు పాల్గొన్నారు.



## పోరాట స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆది వారం గ్రంథ పాలకుడు వంగ గంగాధర్ గౌడ్ అధ్వర్యంలో తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి ప్రధాత,వీరనారి, ధీరవనిత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి నిర్వహించారు .ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అనంతరం వంగ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు ఐలమ్మ తాను సాగు చేసిన భూమి కోసం,పండించిన పంటను దక్కించుకునేందుకు పోరాటం చేసిందని అన్నారు.పోరాటాలకు సారవంతమైన తెలంగాణ నెలలో ఐలమ్మ లాంటి మట్టి మనుషులు మహావీరులుగా చరిత్రలో నిలిచారని తెలిపారు.ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని మహిళా లోకం నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్,దప్పు ప్రశాంత్,ఇదాప్ నవనీత, రాంగిరి శ్రీనివాస్,రాగి రాజు,పెంబర్తి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకూ స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

- **పాల్వంచ దుర్గకు ఒక్క అవకాశం ఇవ్వండి**
- **ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి**



**మణుగూరు, విశాల భారతి :** రానున్న సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతీ కుటుంబాన్ని కలిసి వారి సాధక బాధలను పంచుకోవడానికి 'గడప గడపకూ ప్రచారం' కార్యక్రమాన్ని చేపట్టారు. పినపాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న పాల్వంచ దుర్గ మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం కొలువు తీరిన ముత్యాలమ్మ గుడి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా మొదటగా సాంబయ్య గూడెం గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయి గిరిజనులు, గిరిజనేతరులు నష్టపోయారని తమకు న్యాయం చేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి, గుమ్మాలు సురేష్, గుమ్మాలు కోటి సాంబయ్య గూడెం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు

**అమనగల్లు,విశాలభారతి:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకబోనాల పండుగ అని డిసిసి అధికార ప్రతినిధి ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి చెప్పారు.ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో వివిధ దేవతల ఆలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాల ఉత్సవాల నిర్వాహణ కోసం నిర్వాహకులకు రూ.80,000 విరాళాన్ని అందజేశారు. గ్రామ ప్రజలుసుభిక్షంగా,ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలుసమృద్ధిగా పండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలుచేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్యం యాదవ్, నిర్వాహక సభ్యులు చేగురి రాములు, మాలే మల్లేష్ గౌడ్,రాంచందర్ నాయక్, చేగురి వెంకటేష్ జహంగీర్ బాబా శేఖర్ రెడ్డి, భాను కిరణ్ ,శంకరయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## పిప్రి గ్రామంలో పర్యటిస్తున్న సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులు

**బాల్కొండ,విశాలభారతి:** భారత్ దర్శన్ కార్యక్రమంలో భాగంగా భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ విభాగానికి చెందిన ఐదుగురు అసిస్టెంట్ సెక్షన్ ట్రెయినీ అధికారులు పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విలేజ్ అటాచ్మెంట్ మాడ్యూల్ క్రింద డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ ద్వారా ఈ ట్రెయినీ అధికారులు ఈ నెల 13వ తేది వరకు గ్రామంలోనే బస చేసి స్టడీ చేయనున్నారని అన్నారు.వీరు ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల అమలు, వ్యవసాయం,ప్రజల అవసరాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు.ఇందులో భాగంగా ఆదివారం గ్రామంలోని వైకుంఠ దామం,పల్లె ప్రకృతి వనం, నర్సరీ,వ్యవసాయం తదితర అంశాలపై ప్రత్యక్షంగా తిరిగి పరిశీలన చేశారని చెప్పారు.ఇలాగే మిగతా 3రోజులు కూడా గ్రామంలో అభివృద్ధి పథకాల పనులు పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ తో కలిసి తమ అనుభవాలను పంచుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికను అందించనున్నారని తెలిపారు.

### టీపీసీసీ రాష్ట్ర ఛార్జిషీట్ కమిటీ సభ్యులుగా
## మద్ది శ్రీనివాస్ రెడ్డి నియామకం



**తిరుమలాయాపాలెం, విశాల భారతి:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సంస్థాగత వ్యవహారాల ఇంచార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్, శనివారం 8 కమిటీలను ప్రకటించగా.. టీపీసీసీ ఛార్జిషీట్ కమిటీ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డికి స్థానం దక్కింది. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, చైర్మన్ గా ఈ కమిటీకి వ్యవహరిస్తారు. ఖమ్మం రూరల్ మండలం, పాలేరు నియోజకవర్గం, గోళ్ళపాడు గ్రామానికి చెందిన మద్ది శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థి దశ నుంచి, కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్నారు. ఖమ్మం రూరల్ మండల, ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులుగా, మండల యువజన కాంగ్రెస్ నాయకునిగా, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘ నాయకునిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోర్టులో లీగల్ సెల్ జిల్లా కన్వనర్ గా, 2018 అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గ ప్రధాన అస్పిరెంట్ గా, 2021లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రధాన అస్పిరెంట్ గా, గత 3 సంవత్సరాల నుండి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, ప్రస్తుతం పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఎమ్మెల్యే ఆస్పిరెంట్ గా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేణుకా చౌదరికి రేవంత్ రెడ్డికి, మల్లు బట్టి విక్రమార్కకి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.





## తెలంగాణ ప్రజలపై కేసిఆర్ కు ఉన్నంత ప్రేమ మరెవరికీ ఉండదు

- **కాంగ్రెస్,బీజేపీ నాయకులకు ప్రజలకు ఏమీ కావాలో కనీస అవగాహన కూడా లేదు**
- **మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్, బాల్కొండ,ముప్కాల్ మండలాల్లో ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పర్యటించారు.పర్యటలో భాగంగా చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదే గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ ధ్వజ స్థంభం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం 20లక్షల వ్యయంతో శంకుస్థాపన, 6లక్షల వ్యయంతో గోసంగి సంఘ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమాల్లో పాల్గొన్నారు.ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో 1.70 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం,నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ 82పై 14లక్షల వ్యయంతో మరమ్మతుల పనుల ప్రారంభ కార్యక్రమా ల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలపై సీఎం కేసిఆర్ కు ఉన్నంత ప్రేమ మరెవరికీ ఉండదని అన్నారు. తెలంగాణ ప్రజల సమస్యలపై,వారి బాగోగులపై సీఎం కేసిఆర్ కు ఉన్నంత అవగాహన మరెవరికీ ఉండదని మంత్రి వేముల స్పష్టం చేశారు. కాంగ్రెస్,బీజేపీ నాయకులకు తెలంగాణ ప్రజలకు ఏమీ కావాలో కనీస అవగాహన కూడా లేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం ఎన్నో చందమామ కథలు చెప్పి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కంటే ముందు అధికారంలో కాంగ్రెస్ పార్టీనే ఉండే కదా ఎప్పుడు ఎందుకు ఇప్పుడున్న అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మొద్దని అన్నారు. 10 ఏళ్ల కింద కాంగ్రెస్ పెట్టిన గోసలు మర్చి పోవద్దు,9 ఏళ్లుగా సీఎం కేసిఆర్ చేస్తున్న మంచిని మర్చిపోవద్దని మంత్రి ప్రజలను కోరారు. ఎంపి అరవింద్ పసుపు బోర్డు పేరుతో రైతులను మోసం చేసి గెలిచి,ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పా లని నిలదీశారు.మాటలు చెప్పడం కాదు, అభివృద్ధి చేసి చూపాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో ఒక యజ్ఞంలా అభివృద్ధి జరుగుతుందని,కేవలం సీఎం కేసిఆర్ వల్లే తెలంగాణ సుభిక్షం అయ్యిందన్నారు. ఎప్పటికైనా సీఎం కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని,ప్రజలంతా మంచి చేసిన సీఎం కేసిఆర్ కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**అమనగల్లు,విశాలభారతి:** దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని జడ్పీటీసీ దశరథ్ నాయక్ చెప్పారు. కడ్తాల్ మండలకేంద్రంలో బోనాల పండుగలు పురస్కరించుకొని ఆయన పోచమ్మ ఆలయంలో పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల నిర్వహణ కోసం ఆలయ ఛైర్మన్కు వారు రూ.40వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ,శారద పాండు నాయక్, డైరెక్టర్ లాయక్ అలీ, గౌడ సంఘ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం,వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి సభ్యులు రాములు శ్రీశైలం, నరేష్,మల్లేష్, చందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సాయిరామ్ నగర్ కాలనీ సమస్య వెంటనే పూర్తి చేయ్యాలి..

**భువనగిరి, విశాల భారతి:** భువనగిరి పట్టణంలో స్థానిక 11వ వార్డ్ బొమ్మయి పల్లిలోని సాయి రామ్ నగర్ కాలని వాసులు వార్డ్ లోని సమస్యలను స్థానిక ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉప అధ్యక్షులు జిట్టా మల్ల రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. స్థానిక ఎమ్మెల్యే వార్డ్ కన్సిలర్ జిట్టా వేణుకి ఎన్ని సార్లు చెప్పిన పట్టించు కోవడం లేదు అని ఆగ్రహారం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. వార్డ్ లోని సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, మిషన్ భగీరథ నీళ్ల ఇమాక్స్ లైట్ లో వార్డ్ లో కమిటీ హాల్ పార్క్ ఏర్పాటు చెయ్యాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, సుభాష్ రెడ్డి, రామ్ రెడ్డి, కామలాకర్, చరి లింగయ్య, రామ లింగయ్య, హందాస్, శ్రీ హరీ, రాజు, రవీంద్ర, గోపాల్, జహంగీర్, లోకేష్ రెడ్డి, భాస్కర్, నాగేందర్ దాసరి మధు, షైక్ షానూర్ బాబా తదితరులు పాల్గున్నారు.,

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ



**అమనగల్లు,విశాలభారతి;** అమనగల్లు, కడ్తాల్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బిఆర్ఎస్, రజక సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు .బిఆర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి ఆనంద్, మద్దూరిఅయోధ్య,పాతకోట నర్సింహా,యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, నాగిళ్ళ అశోక్,పాతకోట సిరి, నాగిళ్ళ చంటి, నాగిళ్ళ జగన్,మద్దూరి రమేష్, లండం యాదయ్య, జంతుక అల్లాజీ, అమర్, రాము, అప్సర్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**ఇర్విన్ లో**

ఇర్విన్ గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తికోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు శంకర్,ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డు శంకర్,బొడ్డు యాదయ్య,రాజమోని జంగయ్య యాదవ్,పగుడాల దేవేందర్ పగుడాల నరేష్, రాము,అశోక్,ప్రవీణ్,శివ,కిరణ్,హరీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శివ,నరేష్,శేఖర్,కిరణ్,శ్రీశైలం, వెంకటయ్య,శ్రీను,కొండల్ పాల్గొన్నారు.

**కడ్తాలలో**

తెలంగాణ పోరాట యోధురాలు ఐలమ్మతెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన సాయుధ పోరాట యోధురాలుసంఘ సంస్కర్త చాకలి ఐలమ్మ అని జడ్పీటీసీ దశరథ్ నాయక్ చెప్పారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐలమ్మ పోరాటాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ నాయకులు భాస్కర్ రెడ్డి,నరసింహ బిచ్య నాయక్,బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం జంగయ్య,రమేష్,జహంగీర్ అలీ,లాయక్ అలీ,మంగళపల్లి నరసింహ, రజక సంఘం నాయకులు కృష్ణయ్య, శేఖర్,కరుణాకర్,శంకర్,శీను తదితరులు పాల్గొన్నారు.

**చుక్కాపూర్ లో**

తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నారాయణ,నాగులు, రాములు, మాజీ ఎంపిటిసి యాదయ్య, నాయకులు మహేందర్, తాహెర్, మల్లేష్ గౌడ్, యాదయ్య, రాములు, రాజు పాల్గొన్నారు.





## రక్తదాన శిబిరం విజయవంతం

**అమనగల్లు,విశాలభారతి:** రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా శతాబ్ది టౌన్ షిప్ శ్రీనివాస్ రెడ్డి సౌజన్యంతో తలకొండపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయమైంది. ఈ శిబిరాన్ని శాసనసభ్యులు జైపాల్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు.రెడ్ క్రాస్ సోసైటీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పల్లె ప్రాంతాల్లో ఉన్న వృద్ధులకు వైద్య సాయం కొరకు 60 లక్షల రూపాయలతో బస్సు నిర్మాణం చేయించి పూర్తి సదుపాయాలతో వైద్య పరికరాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి ,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ,పాక్స్ అధ్యక్షులు గట్ల కేశవరెడ్డి, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు పద్మ నరసింహ,ఓరుగంటి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్, శేఖర్ యాదవ్, విజయ్, కుమ్మరి శంకర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు, మండల నాయకులు ప్రజలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న బిజెపి నాయకులు.

**సైదాపూర్,విశాలభారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజక వర్గంలో బిజెపి జెండా ఎగరవేయాలని జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి,బొమ్మ శ్రీరామ చక్రవర్తి,రాం గోపాల్ రెడ్డి లు పార్టీ టికెట్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ అధిష్టానం మేరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా మాలో ఎవరికి అవకాశం కల్పించిన బీజేపీ తరపున ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అందరం కలిసి పనిచేసి హుస్నాబాద్ గడ్డ మీద బిజెపి జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## గడప గడపకూ స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

- **పాల్వంచ దుర్గకు ఒక్క అవకాశం ఇవ్వండి**
- **ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి**

**విశాల భారతి :** రానున్న సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతీ కుటుంబాన్ని కలిసి వారి సాధక బాధలను పంచుకోవడానికి 'గడప గడపకూ ప్రచారం' కార్యక్రమాన్ని చేపట్టారు. పినపాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న పాల్వంచ దుర్గ మణుగూరు మండలం సాంబయ్య గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం కొలువు తీరిన ముత్యాలమ్మ గుడి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా మొదటగా సాంబయ్య గూడెం గ్రామ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోయి గిరిజనులు, గిరిజనేతరులు నష్టపోయారని తమకు న్యాయం చేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి, గుమ్మాలు సురేష్, గుమ్మాలు కోటి సాంబయ్య గూడెం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆఖరి ఆదివారం శ్రావణమాస ఉత్సవాలు



**పాల్వంచ, విశాల భారతి:** పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో 1951వ సంవత్సరంలో వేంచేసి ఉన్న శ్రీముత్యాలమ్మతల్లి ఆలయంలో నెల రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఆదివారం శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు శ్రావణమాసం మొదటి వారం గణపతి పూజ, అమ్మవారి కలశ పూజతో ప్రారంభమై ఆఖరి ఆదివారం ప్రతి ఇంటి నుండి బియ్యం, పప్పు, బెల్లం, పసుపు, కుంకుమ, సేకరించి ఒక కొత్త మట్టి కుండలో వండి ఉన్మది బోనం తయారు చేసి.. ఈ బోనంలోకి అమ్మవారిని ఆవాహన చేస్తారు. ఇలా చేసిన ఈ బోనాన్ని అమ్మవారిగా భావించి నెత్తిమీద పెట్టుకుని మేళతాళాలతో, డప్పువాయిద్యాలతో నృత్యప్రదర్శనలతో, గండ ద్వీపాలతో, శివశక్తిల పూనకాలతో, కావడిపుంజులతో, మేకపోతులతో, గ్రామపురవీధులగుండా శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయానికి తీసుకువచ్చి గుడిచుట్టు మూడి ప్రదక్షిణలు చేసి ఉన్మది బోనాన్ని అమ్మవారికి సమర్పించటం ముఖ్య ఘట్టం. ఈ కార్యక్రమములో పూజారి గడ్డం.భాస్కరదాస్, ఆలయ ధర్మకర్త గంగాపురి నాగేశ్వరరావు, కె.లక్ష్మి, ఉప్పలమ్మ, కె.యేసుమణి, వి.సుగుణమ్మ, ఎ.భారతమ్మ, పి.రాంబాయమ్మ, కె.వెంకటేశ్వర్లు, వి.వీరన్న, కె.రాజు తధితరులు పాల్గోన్నారు.



# మెగా157 ప్రీప్రొడక్షన్ పనులు ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు ప్రత్యేక సందర్భంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ వశిష్ట దర్శకత్వంలో అనౌన్స్ చేసిన మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎక్స్ పెన్సివ్ మూవీ #మెగా157 అభిమానుల మెగా సెలబ్రేషన్స్ ని రెట్టింపు చేసింది. పంచభూతాలతో కూడిన అనౌన్స్ మెంట్ పోస్టర్ సోషల్ మీడియా & ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టించింది. ఈ ఫాంటసీ అడ్వెంచర్‌ను యూవీ క్రియేషన్స్ వంశీ, ప్రమోద్, విక్రమ్ భారీ స్థాయిలో నిర్మించనున్నారు. ఈరోజు చిత్ర దర్శకుడు వశిష్ట సినిమా ప్రీ-ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ ప్రారంభించినట్లు అనౌన్స్ చేశారు. ఛోటా కె నాయుడు ఈ చిత్రానికి డివోపీగా పని చేస్తారని కూడా ఆయన తెలియజేశారు. "మెగా ఫిల్మ్ కి మెగాస్టార్. #మెగా157 ప్రీ-ప్రొడక్షన్ పనులను ప్రారంభించాం. త్వరలో మీ అందరినీ సినిమాటిక్ అడ్వంచర్ కు తీసుకెళ్లేందుకు మేము సిద్ధంగా ఉన్నాము" అని ట్వీట్ చేసిన వశిష్ట.. మెగాస్టార్ చిరంజీవి, నిర్మాత, డీవోపి తో కలసివున్న ఫోటోని షేర్ చేశారు.

# 'సైంధవ్' శ్రీలంకలో కీలక షెడ్యూల్



విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం 'సైంధవ్' నిర్మాణ పనులు హిట్ వర్స్ ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయి. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని భారీ కాన్వాస్‌పై అత్యున్నత స్థాయి నిర్మాణం, సాంకేతిక ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. ఈరోజు సినిమా కొత్త, కీలక షూటింగ్ షెడ్యూల్ ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతోంది. ఈ ఎక్స్ టెన్సివ్ షెడ్యూల్‌లో.. టీమ్ ముఖ్యమైన టాకీ భాగాన్ని, ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌లతో పాటు ఒక పాట కోసం కొన్ని మాంటేజ్‌లు ని చిత్రీకరిస్తోంది. వెంకటేష్‌తో పాటు సినిమాలోని ప్రముఖ నటీనటులు కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్.. వెంకటేష్, నవాజుద్దీన్ సిద్ధికీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్ క్యారెక్టర్ పోస్టర్‌లను ఇదివరకే విడుదల చేశారు.ఈ సినిమా కథ పూర్తిగా ఈ 8 పాత్రల చుట్టూనే తిరుగుతుంది. పాన్ ఇండియా మూవీ సైంధవ్ అన్ని దక్షిణాది భాషలు, హిందీలో డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.

# మంచు విష్ణుప్రాజెక్ట్ భక్త కన్నప్పలో ప్రభాస్



ప్రామిసింగ్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్ప. ఈ సినిమాపై స్పెషల్ కేర్ తీసుకుంటున్న ఆయన.. ఇందులో బిగ్ స్టార్స్ ని తీసుకుంటున్నారు. ఈ ఏడాది రెగ్యులర్ షూట్ ప్రారంభం కాబోతున్న ఈ సినిమా కోసం అన్ని పనులు మొదలుపెట్టి ఇందులో తన మిత్రుడు, టాలీవుడ్ టాప్ హీరోల్లో ఒకరైన ప్రభాస్ ని భాగం చేస్తున్నారు. ఈ విషయాన్ని విష్ణు స్వయంగా అధికారికంగా వెల్లడిస్తూ ట్వీట్ చేశారు. వ్యక్తిగతంగా ప్రభాస్, మంచు విష్ణు నడుమ మంచి అనుబంధం ఉంది. ఈ కారణంగానే గతంలో తన స్నేహితుడి చిత్రం దేనికైనా రెడీ కోసం వాయిస్ ఓవర్ ఇచ్చారు ప్రభాస్. ఇప్పుడు కన్నప్పలో ఒక కీలకమైన పాత్రలో నటించేందుకు ప్రభాస్ అంగీకారం తెలిపారు. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై హైప్ నెలకొంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై విష్ణు మంచు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, మహాభారత్ సిరీస్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయి మాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్రానికి రచయితలు. భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించేలా ప్లాన్ చేసుకున్నారు మంచు విష్ణు. ఈ సినిమా కోసం బాలీవుడ్ నుంచి కూడా భారీ తారాగణాన్ని రంగంలోకి దింపబోతున్నట్టుగా సమాచారం. ఈ చిత్రాన్ని న్యూజిలాండ్‌లోనే తీస్తామని, ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలించవని గతంలోనే మంచు విష్ణు చెప్పిన సంగతి తెలిసిందే. ఈ మేరకు భారీ సెట్స్, ఏర్పాట్లు చేస్తున్నారట.

# స్టన్నింగ్ లుక్‌లో పూజా హెగ్డే



హీరోయిన్లు సినిమాల్లో నటించడమే కాదు, పలు ఈవెంట్స్ లో కూడా పాల్గొంటూ ఉంటారు. ఎప్పటికప్పుడు ఫోటో షూట్స్ కూడా చేస్తూ ఉంటారు. ఆ ఫోటో షూట్ తర్వాత, లేదంటే ఈవెంట్ అయిపోయిన తర్వాత అద్భుతంగా వచ్చిన ఫోటోలను సోషల్ మీడియాలో తమ ఫ్యాన్స్ తో పంచుకుంటూ ఉంటారు. అయితే, దానికి ముందు మాత్రం తాము ఇంత కష్టపడాల్సి ఉంటుంది. అని టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే కొన్ని ఫోటోలు షేర్ చేసింది. ఓ ఈవెంట్ లో పాల్గొనడానికి ముందు ఆమె రెడీ అవుతున్న ఫోటోలను పూజా హెగ్డే షేర్ చేశారు. మేకప్ వేసుకుంటున్నప్పుడు, రెడీ అవుతున్నాడు, చివర్లో హాట్ గా ఫోజు ఇచ్చిన ఫోటోని ఆమె పంచుకున్నారు. ఈ ఫోటోల్లో బ్లాక్ అండ్ వైట్ లో ఉన్నాయి. ఈవెంట్ కి వెళ్లే ముందు తాను చేసిన రచ్చ అంటూ క్యాప్షన్ ఇచ్చి ఈ ఫోటోలు షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు ఆమె అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. హౌ క్యూట్ అంటూ కొందరు, గార్జియస్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి. ఇదిలా ఉండగా, పూజ మొన్నటి వరకు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ హోదాలో ఒక వెలుగు వెలిగింది. టాలీవుడ్ లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించింది. ఆమె వరుణ్ తేజ్ ముకుంద సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత ఒక లైలా కోసం లో నాగచైతన్య సరసన నటించింది. ఈ రెండు సినిమాలు క్లిక్ అవ్వలేదు. దీంతో, బాలీవుడ్ కి చెక్కేసింది. మళ్లీ అల్లు అర్జున్ సరసన డీజేలో నటించే అవకాశం వచ్చింది. అందులో గ్లామర్ డోస్ పెండచంతో అందరి దృష్టి ఆమెపై పడింది. అందుకే మళ్లీ అలవైకుంఠపురంలో అల్లు అర్జున్ సరసన నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఆ మూవీ హిట్ కావడంతో, ఆమె మళ్లీ వెనక్కి తిరిగి చూసుకుంది లేదు. ఆమెకు ఆఫర్లు క్యూ కట్టాయి. వరసగా గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ వచ్చిన ఆమెకు ఇటీవల కాస్త ఆఫర్లు తగ్గాయి. అయితే, మళ్లీ ఫామ్ లోకి వచ్చే అవకాశం మాత్రం ఉందని తెలుస్తోంది.

# గ్లామరస్ లుక్‌లో కావ్య కళ్యాణ్ రామ్



కావ్య కళ్యాణ్ రామ్ ఈ పేరు చెబితే చాలా మంది గుర్తుపట్టకపోవచ్చు. కానీ గంగోత్రి పాప అంటే వెంటనే గుర్తుపట్టేస్తారు. ఆ సినిమాలో వల్లంకి పిట్ట పాటలో కనిపిస్తున్న పాపే ఈ కావ్య కళ్యాణ్ రామ్. చైల్డ్ ఆర్టిస్ట్ గా చాలా మందికి పరిచయమే. గంగోత్రి మూవీతో కెరీర్ మొదలుపెట్టి, తర్వాత చాలా సినిమాల్లో నటించింది. ఇప్పుడు హీరోయిన్ గా సత్తా చాటేందుకు ప్రయత్నిస్తోంది. మసూద మూవీతో మొదటిసారి హీరోయిన్ గా నటించడం మొదలుపెట్టింది. ఈ మూవీ క్లిక్ అవ్వడంతో అందరి కళ్లు కావ్య కళ్యాణ్ రామ్ పై పడ్డాయి. ఆ తర్వాత వెంటనే బలగం మూవీలో నటించింది. ఆ మూవీ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆ తర్వాత వెంటనే ఉస్తాద్ లో ఛాన్స్ వచ్చింది. అయితే, ఆ మూవీ మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పటి వరకు నటించిన మూడు సినిమాల్లోనూ కావ్యకు గ్లామర్ చూపించే అవకాశం దొరకలేదు. ఎక్కువగా డీ గ్లామర్ గా, మేకప్ లేకుండా సహజంగానే నటించింది. కానీ, సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో మెస్మరైజ్ చేస్తూ ఉంటుంది. తాజాగా పింక్ కలర్ ఫ్రాక్ లో మెరిసిపోయింది. పొట్టి పింక్ కలర్ ఫ్రాక్ లో తన థైస్ తో పాటు, ఎద అందాలు కూడా కనిపించేలా ఫోజులు ఇవ్వడం విశేషం. ఈ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. క్యూట్ అని కొందరు, హాట్ అని మరికొందరు కామెంట్స్ చేస్తూ, ఈ పొట్టి పిల్ల అందాలను పొగిడేస్తున్నారు. బలగం మూవీ తర్వాత కావ్య కళ్యాణ్ రామ్ ఫేట్ మారిపోయిందనే చెప్పాలి. ఆమె కు గుర్తింపు వెంటనే వచ్చేసింది. ఎక్కడికి వెళ్లినా పొట్టి పిల్ల అంటూ గుర్తు పట్టేస్తున్నారు. ఇక, మూవీల్లో ఆఫర్లు కూడా బాగానే వస్తున్నాయి. స్టార్ హీరోల సినిమాలు కాదు కానీ, యంగ్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తున్నాయి. అయితే, టాలీవుడ్ లో మంచి హీరోయిన్ గా రాణించాలంటే మాత్రం, సాలిడ్ హిట్లు కనీసం రెండు, మూడైనా పడాలి లేకపోతే కష్టమే. బలగం హిట్ అయినా, ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ ఖాతాలోకి వెళ్లింది. కాబట్టి, ఆమె యాక్టింగ్ స్కోప్ తో పాటు గ్లామర్ స్కోప్ కూడా చూపించేలా వరస హిట్లు పడకుంటే కెరీర్ కష్టమే. అలా కాకుండా, హిట్ పడితే మాత్రం టాలీవుడ్ లో పాతుకుపోవడం మాత్రం ఖాయం. మరి, తర్వాతర్వాత కావ్యకు ఫ్యూచర్ లో ఎలాంటి ఆఫర్లు వస్తాయో చూడాలి.

# 'అలనాటి రామచంద్రుడు' ఫస్ట్ లుక్ విడుదల



యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్ గా నటిస్తున్నారు మేకర్స్ ఈ రోజు అలనాటి రామచంద్రుడు ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో కృష్ణ వంశీ క్యాజువల్ అవుట్ ఫిట్స్ లో హ్యాండ్ సమ్ గా కనిపించగా, మోక్ష భరతనాట్యం చేస్తూ బ్యూటీ ఫుల్ గా కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాని ఆసక్తిని పెంచింది. ఈ చిత్రం గురించి నిర్మాతలు మాట్లాడుతూ.. హైనివా క్రియేషన్స్ బ్యానర్ లో మా మొదటి చిత్రంగా మీ ముందుకు వస్తున్నాం. అలనాటి రామచంద్రుడు సరికొత్త ప్రేమ కథా చిత్రం. కుటుంబ సమేతంగా చూడాల్సిన చిత్రం. దర్శకుడు ఆకాష్ రెడ్డి చిలుకూరి ఎన్నో షార్ట్ ఫిల్మ్స్ తీసి ఎన్నో అవార్డులు అందుకున్నారు. తన మొదటి చిత్రంగా "అలనాటి రామ చంద్రుడు పరిశ్రమలో అడుగు పెడుతున్నాడు. ఈ చిత్రం మీ అందరికీ నచ్చుతుంది అని నమ్ముతున్నాం' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ.. సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందిస్తున్న ఈ చిత్రం ఓ చిరుజల్లులా హాయిగా వుంటుంది. మీ అంధరికి నచ్చుతుంది' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.